నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 17-1-2023 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 121 పేజీలు:6 వెల: రూ.1/-

కోటిపల్లి ప్రాజెక్టులో పడి నలుగురు మృతి

వికారాబాద్ జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వికారాబాద్ జిల్లా లో విషాదం చోటుచేసుకుంది. కోటిపల్లి ప్రాజెక్టు లో పడి నలుగురు మృతి చెందారు. పూడూరు మండలం మన్నెగూడలో ఒకే కుటుంబానికి చెందిన ఒకే జగదీష్, వెంకటేశ్, లోకేష్, రాజేష్ నలుగురు కలిసి కోటిపల్లి ప్రాజెక్టుకు విహారయాత్రకు వెళ్లారు. ఈ నలుగురు ప్రాజెక్టులోకి దిగి గల్లంతయ్యారు. సంక్రాంతి సందర్భంగా వీరంతా విహారయాత్రకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టులోకి దిగిన 30 నిమిషాల్లోనే గల్లంతయ్యారు. ప్రాజెక్టులోకి దిగిన నలుగురిలో ఇద్దరి మాత్రమే ఈత కొట్టడగలరని, మరో ఇద్దరికి ఈత రాదని చెబుతున్నారు. నాలుగు మృతదేహాలను బయటకు తీశారు. మృతదేహాలను వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం కోసం అన్నీ ఏర్పాట్లు పూర్తిచేశారు. పోస్టుమార్టం ముగిసిన వెంటనే మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగిస్తారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వనస్థలిపురం రాబరీ కేసులో నలుగురిని అరెస్ట్

-నిందితుల నుంచి రూ.18.28 లక్షలు, సెల్‌ఫోన్లు స్వాధీనం

హైదరాబాద్ జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వనస్థలిపురం రాబరీ కేసులో నలుగురిని అరెస్ట్ చేసినట్లు సీపీ మహేష్ చౌహాన్ ప్రకటించారు. మరో నిందితుడు పరారీ ఉన్నారని తెలిపారు. నిందితుల నుంచి రూ.18.28 లక్షలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. వెంకట్‌రెడ్డి దగ్గర లోన్ తీసుకుని తిరిగి చెల్లించాక.. దోచుకోవాలని నయీం ప్లాన్ చేశాడని తెలిపారు. నిందితులు వెంకట్‌రెడ్డి దగ్గర తీసుకున్న లోన్ తిరిగి ఇచ్చేశారని, డబ్బుతో వెంకట్‌రెడ్డి ఇంటికి వెళ్తుండగా ఉమర్, మరో వ్యక్తి.. వెంకట్‌రెడ్డిని ఢీకొట్టి రూ.50 లక్షలతో పారిపోయేందుకు యత్నించాడని చెప్పారు. రూ.50 లక్షలు తీసుకుని వెళ్తుండగా రూ.25 లక్షలు అక్కడే పడిపోయాయని, రూ.25 లక్షలతో నిందితులు పారిపోయారని మహేష్ చౌహాన్ వివరించారు.

నభూతో నభవిష్యత్ అన్నట్లుగా ఖమ్మం సభ : హరీశ్‌రావు

హైదరాబాద్, జనవరి 16: ఈ నెల 18న ఖమ్మం సభను నభూతో భవిష్యత్ అన్నట్లుగా నిర్వహించనున్నట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ ఉద్యమం తొలినాళ్లలో కేసీఆర్ కరీంనగర్‌లో సింహగర్జన నిర్వహించారని, బీఆర్ఎస్ తొలిసభ ఖమ్మంలో నిర్వహించడం సంతోషకరమన్నారు. ఖమ్మం సభ దేశ రాజకీయాలను మలుపుతిప్పే సభగా నిలిచిపోతుందన్నారు. ఖమ్మం సభలో పలు జాతీయ పార్టీల నాయకులు పాల్గొంటారన్నారు. మలి దశ ఉద్యమంలో ఖమ్మం ప్రజల పోరాటం, వారి భాగస్వామ్యం మరువలేనిదన్నారు. వంద ఎకరాల్లో సభా ప్రాంగణాన్ని తయారు చేశామని పేర్కొన్నారు.

పార్కింగ్‌ను 448 ఎకరాల్లో ఏర్పాటు చేశామని, 20 పార్కింగ్ స్థలాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. సభలో వేయి మంది వలంటీర్లు పాల్గొంటారని, ఎమ్మెల్యేల నేతృత్వంలో నియోజకవర్గాల వారీగా జనసమీకరణ జరుగుతుందన్నారు. ఎక్కువగా 13 నియోజకవర్గాల నుంచి జనసమీకరణ చేపట్టనున్నట్లు తెలిపిపారు. మహబూబాబాద్, సూర్యాపేట నుంచి కూడా అత్యధికంగా జనం వస్తున్నారన్నారు. ఖమ్మం చరిత్రలోనే పెద్ద ఎత్తున జనసమీకరణ జరుగుతోందని, కేసీఆర్‌ను దీవించేందుకు సభకు తరలిరావాలని జనం ఉబలాటపడుతున్నారన్నారు.

అందుబాటులో ఉన్న వాహనాల్లో జనం తరలిస్తున్నారని, ఇతర రాష్ట్రాల నుంచి ఖమ్మం సభకు బస్సులను సమకూరుస్తున్నామన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుందని, డయాస్ ముందు భాగంలో ప్రధాన నాయకులకు ప్రత్యేక సెక్టార్ కేటాయించామని, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు మాత్రమే సీఎం కేసీఆర్‌తో సభా వేదికపై ఉంటారన్నారు. మిగతా మంత్రులు, నాయకులు సభావేదికపై ముందు ఆసీనులవుతారన్నారు. మంత్రి తలసానికి అఖిలేశ్ యాదవ్ రిసీవింగ్, సెండాఫ్ బాధ్యతలు అప్పగించామన్నారు.

ఢిల్లీ, పంజాబ్ సీఎంల ప్రోటోకాల్‌ను మంత్రి మహమూద్ అలీ చూస్తారని, కేరళ సీఎంను రిసీవ్ చేసుకునే బాధ్యత ప్రశాంత్‌రెడ్డి, డి రాజా బాధ్యతలు పార్టీ నాయకుడు దాసోజు శ్రావణ్ చేస్తారన్నారు. రేపు రాత్రికి నాయకులంతా హైదరాబాద్‌కు చేరుకుంటారని, 18న సీఎంతో బ్రేక్‌ఫాస్ట్ అనంతరం దేశ రాజకీయాలపై చర్చిస్తారన్నారు. సీఎంతో కలిసి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుంటారని, దర్శనం అనంతరం రెండు హెలీకాప్టర్లలో ఖమ్మం సభకు బయలుదేరుతారన్నారు. సభలో పాల్గొనే ముందు సీఎం కేసీఆర్ కలెక్టరేట్‌లో రెండు విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు.

కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం

- జనవరి 19 నుంచి జిల్లాలలో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం
- జనవరి 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారు
- కంటి వెలుగు క్యాంపులో ప్రజలు షెడ్యూల్ ప్రకారం వచ్చేలా ప్రణాళిక
- ప్రతి ఇంటికి కంటి వెలుగు ఆహ్వాన పత్రిక అందేలా చర్యలు
- వాట్సాప్ గ్రూపుల ద్వారా సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ
- కంటి వెలుగు క్యాంపులకు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రావాలి
- కంటి వెలుగు విజయవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖలు సంపూర్ణ సహకారం అందించాలి
- కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పట్ల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

ఖమ్మం, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): జనవరి 19న ఉదయం 9 గంటల నుంచి జిల్లాలలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించాలని రాష్ట్ర ఆర్థిక వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలెక్టర్ లను ఆదేశించారు.

సోమవారం మంత్రి హరీష్ రావు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి, రాష్ట్ర సీఎస్ శాంతికుమారి, డీజిపి అంజనీ కుమార్, వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేతలు హైదరాబాద్ బీఆర్కె భవన్ నుంచి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యల పై అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, ఇది చాలా సున్నితమైన కార్యక్రమమని, దీనిని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.

కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు తగిన భద్రత కల్పించాలని మంత్రి తెలిపారు.

జనవరి 18న ఖమ్మం లో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారని, జిల్లాలలో జనవరి 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, జడ్పీ చైర్మన్లు జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి సూచించారు. జిల్లాలలో కలెక్టర్, డిఎంహెచ్ఓ లు వాట్సాప్ ద్వారా ప్రతి బృందం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలని, జిల్లాలో ఉన్న వైద్య బృందాలు సమీప పట్టణాలు, మండల హెడ్ క్వార్టర్ లో నైట్ హాల్ట్ చేసేలా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని, ఉదయం 8-45 వరకు తప్పనిసరిగా బృందాల సభ్యులు క్యాంపు లోకేషన్ చేరుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కంటి వెలుగు క్యాంపులు విజయవంతం అయ్యేందుకు పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్.పి.లు, విఆర్ఏలను భాగస్వామ్యం చేయాలని, క్యాంపు నిర్వహణ ముందస్తు సమాచారం ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రిక అందించాలని, ప్రజలు ఉదయం, మధ్యాహ్న సమయాల్లో వచ్చే విధంగా షెడ్యూల్ చేయాలని మంత్రి సూచించారు. ప్రతి వైద్య బృందానికి క్యాంపు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి, మందులు, కళ్ళద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు తీసుకుని వచ్చే విధంగా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.

గ్రామాల్లో క్యాంపుల నిర్వహణ కంటే ముందుగా సంబంధిత ఆశా, ఎఎన్ఎం లు పర్యటించి షెడ్యూల్ వివరాలు తెలియజేస్తూ కంటి వెలుగు పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఎంపిఒ, ఎంపిడిఓ లు, తహసిల్దార్ లు, మండల ప్రత్యేక అధికారి ప్రతి రోజు వారి పరిధిలో గల క్యాంపులను తనిఖీ చేయాలని, జిల్లా స్థాయిలో డిఎంహెచ్ఓ, ఇతర ప్రోగ్రాం అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ క్యాంపుల నిర్వహణను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు నిర్వహిస్తున్నందున కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ప్రణాళిక బద్ధంగా ప్రజలు క్యాంపులో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో కంటే బృందాల సంఖ్యను రెట్టింపు చేసినందున అధికంగా ప్రజలకు కంటి వెలుగు క్యాంపులు అందుబాటులో వచ్చే విధంగా అధికారులు పనిచేయాలని, ప్రజలకు సౌకర్యార్థంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, చిన్న పొరపాటు కూడా జరగకుండా జాగ్రత్త వహించాలని ఆమె సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, జెడ్పిసిఇఓ వి.వి. అప్పారావు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు విజయవంతంగా నిర్వహించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

హైదరాబాద్, జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);:: ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంపై జిల్లా కలెక్టర్లు, సీపీలు/ఎస్పీలు, వైద్య, ఇతర శాఖల అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి డీజీపీ అంజనీ కుమార్ తోకలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని 18న ఖమ్మంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రారంభించనుండగా, ఈ నెల 19 నుంచి రాష్ట్రంలోని అన్ని కేంద్రాల్లో ప్రారంభించనున్నామని, ఇందులో ప్రజాప్రతినిధు లందరూ పాల్గొంటారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. 15000 మంది సిబ్బంది నిర్వహించే ఈ కంటి పరీ క్షలకు కావలసిన ఏ.ఆర్ యంత్రాలు, కళ్లద్దా లు సిద్ధంగా ఉన్నాయని వివరించా రు. ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వైద్య శిబిరాలకు హాజరయ్యే వారికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడం తోపాటు, రోగి వేచి ఉండే సమయాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 2018లో నిర్వహించిన కంటి వెలుగు మొదటి దశలో రాష్ట్రం అత్యుత్తమ ట్రాక్ రికార్డును సాధించిందని, గత రికార్డును అధిగమించేందుకు కృషి చేయాలని సీఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షించడం తోపాటు విజయవం తంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆమె ఆదేశించారు.ఖమ్మం నుంచి పాల్గొన్న వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి టీ. హరీశ్‌రావు మాట్లాడుతూ కంటి పరీక్ష పరీక్షలు నిర్విఘ్నంగా నిర్వహించేలా రోగులను చైతన్యవంతం చేయాలని సూచిం చారు. నేత్ర వైద్య శిబిరాన్ని సకాలంలో ప్రారంభించేందుకు వీలుగా వైద్య బృందాలన్నీ సమయానికి కనీసం 15 నిమిషాల ముందుగా కేంద్రానికి చేరుకునేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.శిబిరాలు రద్దీగా ఉండకుండా, స్క్రీనింగ్ పరీక్షలు సజావుగా, అవాంతరాలు లేకుండా నిర్వహించే ందుకు ఆరోగ్య మరియు పోలీసు శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం అవసరమని డీజీపీ అంజనీ కుమార్ అభిప్రాయపడ్డారు. ఆరోగ్య శాఖ కమిషనర్ శ్వేతా మహంతి కంటి వెలుగు కార్యక్రమం పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వా రా వివరించారు. క్యాంపు ఏర్పాట్లు, లాజిస్టిక్స్, సమీకరణ మొదలైన వాటి గురించి వివరించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి రిజ్వీ, జీహెచ్ ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, రాచకొండ కమిషనర్ ఆూ చౌహాన్ ఇతర అధికారు లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ : తలసాని శ్రీనివాస్

హైదరాబాద్, జనవరి 16:సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం ఖఎ మార్గ్‌లోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, విదేశీయులు కూడా మన ఆచారాలను ఎంతో గౌరవిస్తారని అన్నారు. సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలు ఎంతో గొప్పగా చేసకుంటారని, యువతులు, మహిళలు రంగురంగుల ముగ్గులతో ఇంటి ముంగిళ్ళను ఎంతో అందంగా అలకరిస్తారని వివరించారు. పండుగలు మన సంస్కృతిని చాటి చెప్పుతాయని పేర్కొన్నారు. పిల్లలకు పండుగ ప్రత్యేకతలు, సాంప్రదాయాలను తెలియజెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందని, పంటలు విస్తారంగా పండుతున్నాయని మంత్రి తెలిపారు.

సంక్రాంతి వేడుకల సందర్భంగా.. పీపుల్స్ ప్లాజా ప్రాంతమంతా గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, సంక్రాంతి పాటలతో సందడిగా కనిపించింది. హరిదాసులకు మంత్రి తలసాని సంక్రాంతి కానుకలు అందజేశారు. చిన్నారులకు పతంగులను పంపిణీ చేసిన అనంతరం ఆయన కూడా పతంగులను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రసన్న, బీఆర్ఎస్ నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బాలరాజ్ యాదవ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, బాక్సర్ అశోక్, జాంబాగ్ శ్రీనివాస్, కృష్ణ గౌడ్, శైలేందర్, వెంకటేష్ రాజు, లక్ష్మీపతి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గంగుల కమలాకర్‌ను పరామర్శించిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, జనవరి 16:బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర రావు పరామర్శించారు. గంగుల కమలాకర్ తండ్రి మల్లయ్య జనవరి 4వ తేదీన కన్నుమూశారు. ఈరోజు కరీంనగర్‌లోని గంగుల నివాసంల ద్వాదశ దిన కర్మ కార్యక్రమం జరిగింది. దాంతో, సీఎం కేసీఆర్ హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళ్లారు. గంగుల ఇంటికి వెళ్లి మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం మంత్రి కమలాకర్, అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆ తర్వాత హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమమ్యారు.

గంగుల మల్లయ్య చనిపోయిన రోజు సీఎం కేసీఆర్, గంగులకు ఫోన్ చేసి మాట్లాడారు. సంతాపం తెలియజేసి, కమలాకర్‌ను ఓదార్చారు. ఈరోజు దశ దిన కర్మ కావడంతో సీఎం స్వయంగా వెళ్లి మంత్రిని పరామర్శించారు. గంగుల కమలాకర్‌ను పరామర్శించిన వాళ్లలో మంత్రులు కొప్పుల ఈశ్వర్, వేముల ప్రశాంత్ రెడ్డి ఉన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్ రావు , జోగినపల్లి సంతోష్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్ రమణ , ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, వొడితెల సతీష్ బాబు, రసమయి బాలకిషన్, సంజయ్ కుమార్, సుంకే రవి శంకర్ , కోరుకంటి చందర్‌లు గంగుల తండ్రి మల్లయ్యకు నివాళులర్పించారు.

మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్ రావు, కె సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, జడ్పీ చైర్మన్ కనుమళ్ల విజయ, కార్పొరేషన్ల చైర్మన్లు సర్దార్ రవీందర్ సింగ్, దామోదర్ గుప్తా, బండ శ్రీనివాస్, అనిల్ కూర్మాచలం, నగర మేయర్ సునీల్ రావు, కలెక్టర్ కర్ణన్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణ, కార్యదర్శి రూప్ సింగ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఓరుగంటి ఆనంద్, చల్లా హరిశంకర్, కరీంనగర్ కార్పొరేటర్లు, తదితరులు మంత్రిని పరామర్శించారు.

హైకోర్టు సుప్రీంకోర్టు కొలీజియంల్లో ప్రభుత్వం తరఫున ప్రతినిధులను చేర్చుకోవాలి

- కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు.. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌కి లేఖ

న్యూ డిల్లీ జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);న్యాయమూర్తుల నియామకాల వ్యవహారంలో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి మధ్య కొన్ని రోజులుగా విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి కీలక పరిమాణం చోటు చేసుకుంది. న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియలో.. హైకోర్టు సుప్రీంకోర్టు కొలీజియంల్లో ప్రభుత్వం తరఫున ప్రతినిధులను చేర్చుకోవాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు.. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కి లేఖ రాశారు.దీనివల్ల న్యాయమూర్తుల నియామకాలు బదిలీల విషయంలో కొలీజియం తీసుకునే నిర్ణయాలు సిఫారసులను సమీక్షించడానికి తమకు అవకాశం ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులకు చోటు కల్పించాలని రిజిజు లేఖలో కోరారు. జడ్జీల నియామకాల్లో పారదర్శకత జవాబుదారీతనం గురించి ప్రజలకు తెలియజేయడం అవసరమని ఆయన లేఖలో పేర్కొన్నట్లు సమాచారం.ప్రస్తుతం దేశంలో న్యాయమూర్తులను నియమిస్తున్న కొలీజియం వ్యవస్థ రాజ్యాంగానికి అతీతమన్నట్లు సుప్రీంకోర్టు వ్యవహరిస్తోందని ఇటీవల ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు హాట్ కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం సుప్రీంకోర్టు మధ్య అభిప్రాయభేదాలు మొదలయ్యాయి.న్యాయస్థానాల్లో కొండల్లా పేరుకుపోయిన కేసులకు కొలీజియం వ్యవస్థే కారణమన్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు సైతం కాకరేపాయి.మరోవైపు ఈ విమర్శలకు సుప్రీంకోర్టు కూడా దీటుగా బదులిచ్చింది. కొలీజియం నచ్చకపోతే ఇంకో వ్యవస్థను తీసుకురావచ్చని ఇందుకు తమకు అభ్యంతరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించి కొలీజియం పునరుద్ఘాటించిన పేర్లను కేంద్రం వెనక్కి పంపడంపైనా సుప్రీంకోర్టు ఇటీవల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అభ్యంతరం వ్యక్తం చేయడానికి ఎలాంటి కారణాలు లేకున్నా సిఫార్సులను అడ్డుకోవడం సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కొలీజియం స్థానంలో కొత్త వ్యవస్థ వచ్చే వరకు ప్రస్తుతం ఉన్న చట్టాన్ని కచ్చితంగా అమలుపరచాల్సిందేనని పేర్కొంది. ఈ నేపథ్యంలో కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులకు చోటు కల్పించాలంటూ కిరణ్ రిజిజు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

తాను మధ్యతరగతి కుటుంబనుంచే వచ్చా...

-వారి కష్టాలు తనకు బాగా తెలుసు.. నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మధ్యతరగతి కుటుంబ నేపథ్యం నుంచే తాను వచ్చానని, వారి కష్టాలు తనకు బాగా తెలుసునని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇంతవరకూ ఏ బడ్జెట్‌లోనూ మధ్యతరగతి వారిపై ఎలాంటి కొత్త పన్నులు విధించలేదని గుర్తుచేశారు. 5 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న ప్రజలపై ఎలాంటి పన్నులు విధించలేదన్నారు. రాబోయే బడ్జెట్‌లోనూ మధ్యతరగతి కోసం మోదీ ప్రభుత్వం మరింత చేయబోతోందని చెప్పారు. మరో మూడు వారాల లోపే కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్న తరుణంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి."మధ్యతరగతి వారు ప్రజారవాణా సంస్థలపై ఎక్కువగా ఆధారపడుతుంటారు. దీనిని దృష్టిలో ఉంచుకుని 27 ప్రాంతాల్లో మెట్రో తీసుకువచ్చాం. అలాగే ఎక్కువ మంది మధ్యతరగతి వారు ఉద్యోగాలు వెతుక్కునేందుకు ఒక సిటీ నుంచి మరో సిటీకి షిఫ్ట్ అవుతుంటారు. ఆ కారణంగా స్మార్ట్ సిటీల లక్ష్యంపై దృష్టి సారించాం. మధ్యతరగతి వారి కోసం మేమ చేస్తున్న కృషి కొనసాగుతుంది" అని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనుండటం, 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇదే ఎన్డీయే సర్కార్ చివరి బడ్జెట్ కావడంతో పన్నుల ఉపశమనం, హెల్త్ కేర్, ఉద్యోగాలపై ఈ బడ్జెట్‌లో కేంద్రం ప్రత్యేక దృష్టి సారించవచ్చనే అంచనాలు ఉన్నాయి.

చరిత్రలో నేటినిజం



కం॥ ఆకుపచ్చ సముద్రపు సంధున
ఎగుపచ్చ పాటలను గ్రోలి - ఎనవేళ్ళ ఆనవే
ఆకుపచ్చటి మలు మరుపచ్చలో
చకర్గ పేర్కొంది నాట "జావేద్ అక్తర్" !!

(జనవరి 17 జావేద్ అక్తర్ జననం...) -రాధశ్రీ సెల్:9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

భావోద్వేగాల నియంత్రణతోనే బంగారు భవిత

నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్ యుగం వరకు మానవ పరిణామ క్రమంలో ఊహించలేనంత సమూల మార్పులను చవిచూసింది ప్రపంచ మానవాళి. ఉరుకులు పరుగుల జీవితంలో నవ్య నరుడికి విశ్రాంతి కొరవడింది. తెలియని దాని వెంట గుడ్డిగా పరుగు తీస్తున్నది నవ యువత. అరచేతిలో స్మార్ట్‌ఫోన్ వైకుంఠం మనిషిని నిద్ర పోనివ్వడం లేదు. ఆరోగ్యంగానే ఉన్నామనుకుంటున్న మనుషులకు ఏదో తెలియని వెలితి వెంటాడుతున్నది. క్షణ క్షణం మారుతున్న భావోద్వేగాలు నరుడి మానసిక ఆరోగ్యాన్ని హరిస్తున్నాయి. భావోద్వేగ నియంత్రణ తెలిసిన వాడే ఘనుడని వర్గీకరిస్తున్నారు. గెలుపు, ఓటమి, ప్రమాదం, ప్రమోద, సంక్షోభ సమయాల్లో నియంత్రణ కలిగి మనిషి వ్యక్తం చేసే విధానమే అతని వ్యక్తిత్వాన్ని నిర్వచిస్తున్నది. భావోద్వేగ నియంత్రణ తెలిసిన యువతను ఆకర్షణీయ వేతనంతో కూడిన ఉద్యోగాలు ఆహ్వానిస్తున్నాయి. ఆరోగ్యకర మానసిక స్థితికి జీవితంలో ఎదురవుతున్న పలు వాంఛనీయ, అవాంఛనీయ సందర్భాల్లో ఆత్మవిశ్వాసంతో సమతుల్యతతో ప్రవర్తించడం అనేది ఓ అద్భుత కళ అని నమ్మాలి. మన మానసిక ఆరోగ్యాన్ని వయస్సు, వృత్తి, లింగ, సామాజిక స్థాయి, ఆర్థిక వనరులు లాంటివి ప్రభావితం చేస్తున్నాయి.

భావోద్వేగాలు పలు రకాలు:

అనాదిగా మానవాళి అనుభవిస్తున్న ఆరు మౌళిక భావోద్వేగాలుగా భయం(ఫియర్), ఆశ్చర్యం(సర్‌ప్రైజ్), కోపం(ఆంగర్), విచారం(సాడ్‌నెస్), సంతోషం (ఎంజాయ్‌మెంట్), అసహ్యం(డిస్‌గస్ట్) అనే అంశాలను గుర్తించాం, సందర్భాన్ని బట్టి ప్రకటిస్తున్నాం. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధనల ప్రకారం నవ మానవుడు 27 రకాలైన భావోద్వేగాలను వ్యక్తం చేస్తున్నాడని తేల్చారు. విస్మయం, ప్రశాంతత, భయానకం, విచారం, వినోదం, ఆరాధన, సౌందర్య ప్రశంస, కోపం, ఆందోళన, ఇబ్బందికర, విసుగు, గందరగోళం, తృష్ణ, అసహ్యం, తాదాత్మ్య నొప్పి, ప్రవేశం, ఉత్సాహం, ఆసక్తి, ఆనందం, వ్యామోహం, ఉపశమనం, శృంగారం, సంతృప్తి, లైంగిక కోరిక లాంటి భావోద్వేగాలను గుర్తించారు. ఇవి దానితో మరొకటి సంబంధాన్ని కూడా కలిగి ఉంటాయని శాస్త్రజ్ఞులు తేల్చారు. భారత సాంప్రదాయ వేదాల్లో సూచించిన నవరసాలు భరతనాట్యం, కథకలి లాంటి శాస్త్రీయ నృత్యాల ద్వారా కథను పలు పాత్రల మాధ్యమంగా రక్తి కట్టించే విధంగా కళాకారులు వ్యక్తం చేస్తుంటారు. శృంగార, హాస్య, కరుణ, రౌద్ర, వీర, భీభత్స, భయానక, అద్భుత, శాంతం అనబడే భావాలను నవరసాలుగా వర్గీకరించారు. మాటల కన్న భావాలను వ్యక్తం చేయడానికే ఇలాంటి భావోద్వేగాలు అశాబ్దిక (నాన్ వర్బల్) రూపంలో ఉపయోగపడుతున్నాయి.

భావోద్వేగ సమతుల్యత సాధన మార్గాలు:

ఆధునిక యుగంలో భావోద్వేగ సమతుల్యత (ఎమోషనల్ బాలెన్స్) ప్రాధాన్యం పెరుగుతోంది. భావోద్వేగ సమతుల్యత సాధనకు శారీరక ఆరోగ్యం, పోషకాహారం తీసుకోవడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, నిద్రకు తగు సమయమివ్వడం, నిత్య వ్యాయామం లాంటివి ఉపయుక్తంగా ఉంటాయి. శారీరక మానసిక శ్రేయస్సుకు ఆరోగ్యకర మానవ సంబంధాలు, చురుకుగా ఉండడం, నవ్య నైపుణ్యాలను ఆకళింపు చేసుకోవడం, సమాజహిత సేవలు చేయడం, వర్తమానంలో సంతోషంగా జీవించడం అలవర్చుకోవాలి. యోగా, ప్రాణాయామం, ధ్యానం, కృతజ్ఞతాభావం, సదాలోచనలను సమయానుకూలంగా మార్చుకోవడం, ఇంద్రియ నిగ్రహణ, శక్తిని పెంచుకోవడం, వాస్తవానికి దగ్గరగా కలలు కనడం లాంటివి ఆచరించడంతో పాటు అభ్యాసం చేయడం కూడా భావోద్వేగ నియంత్రణకు దోహదపడతాయని గుర్తుంచుకోవాలి. ఆనందమయ క్షణాల్లో అమితానందంతో ఎగిరిపడకుండా సగర్వంగా నిదానంగా స్థితి ప్రజ్ఞతను ప్రదర్శించడంతో పాటు అపజయంలో కృంగిపోయి నీరస/ఢీలా పడకుండా సమతుల్యత ప్రకటించాలి. కోప ఆవేశ సందర్భాల్లో నోటిని, చేతలను అదుపులో పెట్టుకోవడం మంచి వ్యక్తిత్వం అనిపించుకుంటుంది. సంక్షోభ సమయాల్లో ఆత్మవిశ్వాసంతో అధిగమించడం, జయాపజయాలను జీవితంలో భాగమని నమ్మడం, వైఫల్యాలను పెట్టుబడిగా చేసుకొని గెలుపు బాటలో నడవడం, అనారోగ్య సమయాల్లో జాగ్రత్తలు తీసుకోవడం లాంటివి భావోద్వేగ నియంత్రణ సూత్రాలు వినియోగపడతాయి.

సానుకూల, ప్రతికూల సందర్భాల్లో నిబ్బరంగా ఉండటానికి ప్రయత్నిద్దాం. ఒత్తిడిని జయించడం అలవాటు చేసుకుందాం. మన ప్రతిస్పందన పట్ల జాగ్రత్తగా ఉందాం. ఆత్మవిమర్శకు ప్రాధాన్యం ఇద్దాం. మన జీవితాలను ఆనందమయం చేసుకునే చిట్కాలు మన చేతుల్లోనే ఉన్నాయని నమ్ముదాం. సుఖ దుఃఖాలు, గెలుపు ఓటములు, కష్ట నష్టాలు అందరి జీవితాల్లో ఉంటాయని తెలుసుకందాం. భావోద్వేగాల నియంత్రణ ఆస్తి భవిష్యత్తును పటిష్ట పరుస్తుందని భావిద్దాం. గెలిచినపుడు కాలర్ ఎగిరేయడం, ఓడినపుడు పాతాళంలో కూరుకుపోవడం అవలక్షణమని తెలుసుకందాం. తీపి చేదు అనుభవాల సమ్మిళితమే జీవితమని, ఉన్నత జీవన విలువలకు భావోద్వేగ నియంత్రణ మంత్రాలు దోహదపడతాయని విశ్వసిద్దాం. అన్ని విజయాలకన్న ఆనంద క్షణాలు మిన్నయని నమ్ముదాం. భావోద్వేగాల నావలో నియంత్రణ తెడ్డుతో విజయతీరాలు చేరుదాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఫెర్ఫార్మెన్స్ బ్యాంక్ గ్యారెంటీని సవరించడంలో సడలింపులను ప్రతిపాదిస్తున్న బొగ్గు మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జనవరి 16:బొగ్గు మంత్రిత్వ శాఖ 141 బొగ్గు గనుల కోసం వాణిజ్య బొగ్గు గనుల 6వ విడతను ప్రారంభించడమే కాక 5 విడతలో రెండవ ప్రయత్నాన్ని 3 నవంబర్ 2022న ప్రారంభించింది. పరిశ్రమ నుంచి వచ్చిన డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని, వ్యాపారం చేయడాన్ని సులభతరం (ఇఒడిబి) చేయడాన్ని ప్రోత్సహించేందుకు మంత్రిత్వ శాఖ సంబంధిత బొగ్గు గనుల ప్రారంభ అనుమతిని మంజూరు చేసిన తర్వాత పెర్ఫార్మెన్స్ బ్యాంక్ గ్యారెంటీ (పిబిజి – పనితీరుపై బ్యాంకుల హామీ)తొలి సవరణను ముందుకు తీసుకువెళ్ళాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

టెండర్ పత్రంలోని నిబంధనల ప్రకారం విజయవంతంగా వేలం వేసిన బొగ్గు గనికి సమర్పించవలసిన పెర్ఫార్మెన్స్ బ్యాంక్ గ్యారెంటీ (పిబిజి)ని సంవత్సరం ప్రారంభంలో ఏప్రిల్ నెలలో జాతీయ బొగ్గు సూచీ (ఎన్‌సిఐ) ఆధారంగా ప్రతి ఏడాదీ సవరిస్తారు. మొట్టమొదటి వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని 2020లో ప్రారంభించినప్పటి నుంచి ఎన్‌సిపి రెండింతలు అయ్యిందని, పిబిజి సవరణ నిబంధనలలో సడలింపు కోసం పరిశ్రమ నుండి అనేక నివేదనలు అందాయి. ఎన్‌సిఐలో ముందెన్నడూ లేని పెరుగుదలతో విజయవంతమైన బిడ్డర్లపై ఎక్కువ ఆర్థిక భారం పెరగడానికి దారి తీసిందని, వీరు వేలం పాడిన గనులు కార్యాచరణ ముందస్తు దశలో ఉండడంతో, గనుల కార్యాచరణ కార్యకలాపాలకు నిధుల లభ్యతపై ప్రభావితం చూపుతోందని అభ్యర్థించారు.

ఈ పెట్టుబడిదారు అనుకూల చొరవ అన్నది బొగ్గు గనుల నిర్వహణ ప్రక్రియలో బిడ్డర్లపై ఆర్థిక భారాన్ని తగ్గించి, వాణిజ్య బొగ్గు గనుల వేలంలో బిడ్డర్ల భాగస్వామ్యాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. దీనికి బదులుగా ప్రస్తుత వేలం రౌండ్‌లో ఈ సవరణను అమలు చేసేందుకు మంత్రిత్వ శాఖ వేలం బిడ్ గడువు తేదీని ఇంతకు ముందు ప్రకటించినట్టుగా 13 జనవరి 2023 నుంచి 30 జనవరి 2023 వరకు పొడిగించింది.

ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ చండీనగర్‌లోని గరుడ్ రెజిమెంటల్ శిక్షణా కేంద్రంలో మెరూన్ బెరెట్ ప్రత్యేక కవాతు

న్యూఢిల్లీ, జనవరి 16: ఎయిర్ ఫోర్స్ స్పెషల్ ఫోర్సెస్ గరుడ్ కమెండోలు విజయవంతంగా తమ శిక్షణను పూర్తి చేసుకున్న సందర్భంగా 14 జనవరి 2023న ఎయిర్ ఫోర్స్ స్టేషన్ చండీనగర్‌లోని గరుడ్ రెజిమెంటల్ శిక్షణా కేంద్రం(జిఆర్‌టిసి) లో మెరూన్ బెరెట్ సెర్మోనియల్ పెరేడ్ (ప్రత్యేక కవాతు)ను నిర్వహించారు. పెరేడ్ కోసం ఏర్పాట్లను ఎయిర్ మార్షల్ సూరత్ సింగ్ ఎవిఎస్ఎం, వివిఎం, వివిఎస్ఎం సమీక్షించారు.

విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్నందుకు గరుడ్‌లకు సమీక్షాధికారి అభినందనలు తెలిపారు.

మారుతున్న భద్రతా దృశ్యానికి అనుగుణంగా కఠినమైన శిక్షణ, ప్రత్యేక దళాల నైపుణ్యాలను మెరుగుపరచవలసిన ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. విజయవంతమైన గరుడ్ ట్రైనీలకు ఆయన మెరూన్ బెరెట్‌ను, గరుడ్ ప్రొఫిషియన్సీ బాడ్జ్‌ను, స్పెషల్ ఫోర్సెస్ టాబ్స్‌ను అందచేయడమే కాక, విశిష్ట ట్రైనీలకు ట్రోఫీలను అందించారు. ఉత్తమ ఆల్ రౌండర్ ట్రోఫీని ఎసి విక్రమ్ దావర్‌కు అందించారు.

వేడుకలో భాగంగా, గరుడ్‌లు తమ కంబాట్ ఫైరింగ్ స్కిల్ (యుద్ధ కాల్పుల నైపుణ్యాలను), బందీలను కాపాడడం, ఫైరింగ్ డ్రిల్, అసాల్ట్ ఎక్స్‌ప్లోజివ్స్ (దాడికి పేలుడు పదార్థాలు), అడ్డంకులను దాటే డ్రిల్, గోడలను ఎక్కడం, పాకడం, రాపెల్లింగ్ (తాడుసాయంతో ఎత్తుల నుంచి దిగడం), సైనిక యుద్ధ కళలను ప్రదర్శించారు.

అత్యంత కఠినమైన శిక్షణా షెడ్యూల్ ముగింపును సూచించే ముఖ్యమైన కార్యక్రమం మెరూన్ బెరెట్ సెర్మోనియల్ పెరేడ్. కొత్తగా ఉత్తీర్ణులైన ట్రైనీలు ఎలీట్ గరుడ్ ఫోర్స్‌లో ప్రవేశించి, ఐఎఎఫ్ కార్యాచరణ సామర్థ్యానికి మరింత బలాన్ని అందిస్తారు.

కోడి పందాల బరిలో రామ్ గోపాల్ వర్మ సందడి..

అమరావతి: జనవరి 16: దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సంక్రాంతి పండుగ సందర్భంగా కాకినాడకు వచ్చారు..ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి నివాసానికి చేరుకున్న ఆర్జీవీ అక్కడ అల్పాహారం స్వీకరించారు. పండుగ ఆనవాయితీగా జరుగుతున్న కొడిపందాలను ఆయన వీక్షించారు.. వలసపాకలో కోడిపందాలను ఆయన తిలకించారు. పందెంలో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రామ్‌గోపాల్‌వర్మతో పాటు నటుడు కృష్ణుడు కూడా ఉన్నారు. ఆర్జీవీ రాకతో కాకినాడలో సందడి వాతావరణం నెలకొంది. స్థానికులు ఆయనతో సెల్ఫీలు తీసుకున్నారు.

సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్య 'వందే భారత్ ఎక్స్ ప్రెస్' ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించిన ప్రధాని

న్యూఢిల్లీ, జనవరి 16:సికింద్రాబాద్– విశాఖపట్నం మధ్య నడిచే వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ఈ రోజు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జెండా ఊపి ప్రారంభించారు. భారతీయ రైల్వేలు ప్రారంభించిన ఎనిమిదవ వందే భారత్ రైలు ఇది. రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ 700 కిలోమీటర్లు నడిచే రైలు కూడా కావటం గమనార్హం. ఈ రైలు తెలంగాణలో సికింద్రాబాద్ లో బయలుదేరి వరంగల్, ఖమ్మం మీదుగా ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడ, రాజమండ్రి మీదుగా విశాఖపట్నం చేరుతుంది.

ఈ సందర్భంగా ఏర్పాటైన సభనుద్దేశించి ప్రధాని మాట్లాడుతూ, పండుగ సమయంలో రెండు తెలుగు రాష్ట్రాలకూ దీన్నొక గొప్ప బహుమతిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల ప్రజలకూ ప్రధాని శుభాకాంక్షలు తెలియజేశారు. సైనిక దినోత్సవం సందర్భంగా భారత సైనికులకు కూడా ప్రధాని ఘనంగా నివాళులర్పించారు. ధైర్య సాహసాలకు, వృత్తినైపుణ్యానికి భారత సైనికులు నిదర్శనమన్నారు.

వందుగల గురించి మాట్లాడుతూ, దేశంలోని అన్నీ ప్రాంతాలనూ అనుసంధానం చేస్తూ, ప్రజలందరూ ఒకరినొకరు అర్థం చేసుకునేలా భారతదేశంలోని అనేక ప్రాంతాలకు భారతీయ రైల్వేలు విస్తరించాయన్నారు. ఈ విధమైన కలయిక వలన 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తి వెల్లడవుతుందన్నారు. వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు వలన యాత్రికులతో బాటు తీర్థయాత్రికులు కూడా బాగా ప్రయోజనం పొందుతారన్నారు. సికింద్రాబాద్– విశాఖపట్నం మధ్య ప్రయాణ సమయం కూడా బాగా తగ్గిపోతుందన్నారు.

"వందే భారత్ ఎక్స్ ప్రెస్ నవ భారత సామర్థ్యానికి, దీక్షకు ఒక చిహ్నం" అని ప్రధాని అభివర్ణించారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ ఎంచుకున్న మార్గానికి ఇది నిదర్శనమన్నారు. కలలను, ఆకాంక్షలను నిజం చేసుకోవటానికి అత్యంత ఉత్సాహంగా ముందుకు సాగుతున్న భారతదేశానికి ఈ రైలు ఒక ఉదాహరణ అన్నారు. భారతదేశం తన లక్ష్యాన్ని సాధించే క్రమంలో తన పౌరులకు అత్యంత నాణ్యమైన సౌకర్యాలు అందించటానికి కృషి చేయటాన్ని గుర్తు చేశారు. బానిస మనస్తత్వానికి స్వస్తి పలికి 'ఆత్మ నిర్భర్' వైపు వేగంగా అడుగులేస్తున్నదన్నారు.

'వందే భారత్' రైళ్ళ తయారీలో వేగాన్ని కూడా ప్రధాని ప్రత్యేకంగా గుర్తు చేశారు. ఈ ఏడాది కేవలం 15 రోజుల్లో రెండో వందే భారత్ రైలు మొదలైందని గుర్తు చేశారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనుల వేగాన్ని ప్రధాని ప్రస్తావించారు. మొత్తం ఏడు రైళ్ళను ఇప్పటిదాకా ప్రారంభించారు. ఈ వందే భారత్ రైళ్ళు భారతీయులలో గర్వాన్ని నింపుతాయన్నారు. ఇప్పటిదాకా 7 వందే భారత్ రైళ్ళు మొత్తం 58 రౌండ్లు తిరిగి 23 లక్షల కిలోమీటర్లు ప్రయాణించాయి. మొత్తం 40 లక్షల మందికి పైగా వందేభారత్ రైళ్ళలో ప్రయాణించారు.

సబ్ కా వికాస్ లో భాగంగా రెండు కీలకమైన ప్రదేశాలను నేరుగా అనుసంధానం చేయటం దీని ప్రత్యేకతగా అభివర్ణించారు. ఈ విధంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా బాగా జరుగుతోందన్నారు. ఇది కేవలం రెండు ప్రదేశాలను కలపటానికే పరిమితం కాకుండా కలలను, ఆకాంక్షలను కూడా అనుసంధానం చేసిందన్నారు. ఇది అభివృద్ధికి బాటలు వేస్తూ తయారీ కేంద్రాలను మార్కెట్ కు అను సంధానం చేయటంలోను, ప్రతిభావంతులను సరైన వేదికకు చేర్చటంలోనూ ఎంతగానో ఉపయోగపడింది. గతి (వేగం) ఉన్నప్పుడే ప్రగతి ఉంటుందని చెప్పటానికి ఇదొక ఉదాహరణ. పురోగతి ఉన్నప్పుడే సంపదకు హామీ లభిస్తుందని ప్రధాని అన్నారు.

ఒకప్పుడు అనుసంధాన ఫలితాలు కొద్ది మందికి మాత్రమే పరిమితమైన నాటి రోజులను ప్రధాని గుర్తు చేసుకున్నార. అత్యధిక జనాభా డబ్బు, సమయం వృధా చేసుకోవలసిన పరిస్థితి ఉండటాన్ని ఆయన ప్రస్తావించారు. అందరూ వేగంగా ప్రయాణిస్తూ పురోగతి ఫలాలు అందుకోవటానికి నిదర్శనంగా అవందే భారత్ రైలును గుర్తుంచుకుంటారని ప్రధాని అభివర్ణించారు. రైల్వేలు అనగానే సమయపాలనమీద ఆరోపణలు, దారుణమైన విమర్శలు ఉండే రోజులకు కాలం చెల్లిందన్నారు. సమస్యలన్నీ పరిష్కారం కావటంతో గడిచిన ఎనిమిదేళ్ళ కాలంలో భారతీయ రైల్వేలు పూర్తిగా మారిపోవటాన్ని ప్రధానంగా ప్రస్తావించారు.

ఈరోజు భారతీయ రైల్వేలలో ప్రయాణం అనేది ఒక అద్భుతమైన అనుభూతిని మిగుల్చుతోందని, చాలా రైల్వే స్టేషన్లు ఆధునిక భారతదేశాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. గడిచి ఏడెనిమిదేళ్ళలో జరిగిన పని వలన వచ్చే ఏడెనిమిదేళ్లలో భారత రైల్వేల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. కోచ్ ల రూపురేఖలు మార్చటం, పర్యాటకాన్ని ప్రోత్సహించటానికి హెరిటేజ్ రైళ్ళను ప్రారంభించటం, వ్యవసాయ ఉత్పత్తులను సుదూర ప్రాంతాల్లో ఉన్న మార్కెట్లకు తరలించటానికి కిసాన్ రైల్, 2 డజన్లకు పైగా నగరాలకు మెట్రో రైలు సౌకర్యం లాంటివి ఎంత వేగం పుంజుకున్నాయో ప్రధాని వరుసగా చెప్పుకొచ్చారు.

తెలంగాణలో గడిచిన ఎనిమిదేళ్లలో రైల్వేల పురోగతి అద్భుతంగా సాగిందని ప్రధాని విస్పష్టంగా చెప్పారు. 2014 కు ముందు తెలంగాణకు రైల్వే బడ్జెట్ రూ. 250 కోట్ల లోపే ఉండేదని, నేడు అది రూ. 3,000 కోట్లకు పెరగటాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో మెదక్ లాంటి అనేక ప్రదేశాలు ఇప్పుడు రైలు మార్గంతో అనుసంధానం కావటాన్ని గుర్తు చేశారు. 2014 కు ముందు ఎనిమిదేళ్ళ కాలంలో తెలంగాణ ప్రాంతంలో కొత్తగా వేసిన రైలు మార్గం 125 కిలోమీటర్ల లోపే ఉండగా గడిచిన 8 ఏళ్లలో 325 కిలోమీటర్ల రైలుమార్గం నిర్మించటాన్ని గుర్తు చేస్తూ పోల్చి చెప్పారు. తెలంగాణలో ట్రాక్ విస్తరణ పనులు 250 కిలోమీటర్లకు పైగా జరిగిందని విద్యుదీకరణ పనులు మూడు రేట్లు పెరిగాయని అన్నారు. త్వరలోనే తెలంగాణలోని అన్ని బ్రాడ్ గేజ్ మార్గాల విద్యుదీకరణ పూర్తి చేస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

వందే భారత్ రైలు ఒకవైపు ఆంధ్ర ప్రదేశ్ తో కూడా అనుసంధానమవుతున్న విషయం గుర్తు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో కూడా రైలు నెట్ వర్క్ ను బలోపేతం చేయటానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో సుఖమయ జీవనానికి, సుఖమయ వ్యాపారానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేస్తూ, గత కొద్ది కాలంలోనే 350 కిలోమీటర్ల కొత్త రైలు మార్గాన్ని, 800 కిలోమీటర్ల మేర ట్రాక్ గేజ్ మార్పిడి పనులను పూర్తి చేయటాన్ని ప్రస్తావించారు. 2014 కు ముందు కాలంతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ లో ఏటా 60 కిలోమీటర్ల చొప్పున మాత్రమే విద్యుదీకరణ జరగగా ఇప్పుడు ఆ వేగం ఏడాదికి 220 కిలోమీటర్లకు పెరగటాన్ని గుర్తు చేశారు.

ప్రధాని తన ప్రసంగం ముగిస్తూ, " ఈ వేగం, పురోగతి ఇదే విధంగా సాగుతాయి.'' అన్నారు. తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ మధ్య నడిచే వందే భారత్ రైల్లో ఉన్నవాళ్ళందరినీ ప్రధాని అభినందించారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రులు శ్రీ అశ్విని వైష్ణవ్, శ్రీ కిషన్ రెడ్డి , పలువురు రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

ఇది ఎనిమిదవ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు. రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అనుసంధానం చేయటం దీని ప్రత్యేకత. సికింద్రాబాద్– విశాఖపట్నం మధ్య 700 కిలోమీటర్ల దూరం సాగే ఈ మార్గంలో ప్రయాణ సమయం పన్నెండున్నర గంటల నుంచి ఎనిమిదిన్నర గంటలకు తగ్గింది. ఈ రైలు తెలంగాణలోని సికింద్రాబాద్ లో బయలుదేరి వరంగల్, ఖమ్మం మీదుగా ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, రాజమండ్రి స్టేషన్లలో ఆగుతూ విశాఖపట్నం చేరుకుంటుంది. ఇందులో అత్యాధునిక ప్రయాణీకుల సౌకర్యాలుం అందుబాటులో ఉన్నాయి. వేగంతో బాటు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని ఇస్తుందంటున్నారు.

ఈ రైలు ప్రారంభించటం వలన ఈ ప్రాంతంలో పర్యాటక రంగం బాగా అభివృద్ధి చెందుతుందని, సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. దేశంలో ఇది ఎనమిదవ వందే భారత్ రైలు. ఇంతకు ముందువాటికంటే ఇది ఆధునాతనమైంది. తేలికగా ఉండి, ఎక్కువ వేగంతో నడుస్తుంది. కేవలం 52 సెకెన్లలోనే 0 నుంచి 100 కిలోమీటర్ల వేగం పుంజుకొని గరిష్ఠంగా 180 కిలోమీటర్ల వేగానికి చేరుకోగలుగుతుంది. గతంలో తయారు చేసిన వందే భారత్ రైలు బరువు 430 టన్నులు కాగా ఈ రైలు బరువు 392 టన్నులు. ప్రయాణీకుల కోరిక మేరకు వైఫై ప్రసారాలు కూడా అందుతాయి. ప్రతి కోచ్ లోనూ 32 అంగుళాల టీవీ తెరలుంటాయి. వీటిలో ప్రయాణీకులకు అవసరమైన సమాచారంతోబాటు ఇన్ఫోటైన్మెంట్ కూడా అందుబాటులో ఉంటుంది. ఇంతకు ముందు ఏడు రైళ్లలో 24 అంగుళాల తెరలు మాత్రమే ఉండేవి. ఈ వందే భారత్ ఎక్స్ ప్రెస్ లో పర్యావరణ హితంగా పనిచేస్తుంది. ఏసీల ఇంధన సామర్థ్యం 15 శాతం ఎక్కువగా ఉంటుంది. దుమ్మూ ధూళీ లేకుండా పరిశుభ్రమైన గాలి అందే ఏర్పాటు ఉంది. ఎగ్జిక్యూటివ్ క్లాస్ లో ప్రయాణీకులకు మాత్రమే గతంలో పక్కకు వాలే సీటు సౌకర్యం ఉండేది. ఇప్పుడు అన్ని సీట్లకూ విస్తరించారు. ఎగ్జిక్యూటివ్ క్లాస్ లో 180 డిగ్రీలు తిరిగే సీట్లు అమర్చారు.

వందే భారత్ ఎక్స్ ప్రెస్ 2.0 విమానాల తరహా సౌకర్యాలున్నాయి. అత్యాధునిక భద్రతా ఏర్పాట్లు, రైలు డీకాన్లే పరిస్థితిని నివారించగలిగే కవచ్ వ్యవస్థ కూడా ఏర్పాటైంది.

కపిలేశ్వరాలయంలో హోమ మహోత్సవాలు ప్రారంభం

తిరుపతి, జనవరి 16: లోక కళ్యాణార్థం తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం హోమ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. జనవరి 16 నుంచి 21వ తేదీ వరకు ఆరు రోజులపాటు ప్రత్యేక హోమ మహోత్సవాలు జరుగనున్న విషయం తెలిసిందే. గణపతి పూజతో హోమ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. పుణ్యాహవాచనం, దేవతా అనుజ్ఞ, మహాగణపతి కలశ స్థాపన, మహాగణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. జనవరి 17వ తేదీ శ్రీ సుబ్రమణ్యస్వామివారి హోమం, జనవరి 18న శ్రీ దుర్గ, శ్రీ లక్ష్మీ, శ్రీ సరస్వతి అమ్మవార్ల హోమం, జనవరి 19న శ్రీ నవగ్రహ హోమం నిర్వహిస్తారు.

జనవరి 20న శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం, జనవరి 21న శ్రీ రుద్ర , శ్రీ మృత్యుంజయ స్వామి వారి హోమాలు నిర్వహించనున్నారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు నిర్వహిస్తున్న హోమ మహోత్సవాల్లో చైర్మన్ దంపతులతో పాటు, సివిఎస్వో నరసింహ కిషోర్, డిప్యూటి ఈవో దేవేంద్ర బాబు, ఎఈవో పార్థ సారధి పాల్గొన్నారు.

కన్నుల పండువగా గోదా కల్యాణం

టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలో గల మైదానంలో కన్నుల పండువగా గోదా కల్యాణం జరిగింది. ముందుగా శ్రీకృష్ణస్వామి, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి అర్చకస్వాములు కల్యాణ వేదిక మీద వేంచేపు చేశారు. ఎస్వీ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన గోదా కల్యాణం నృత్యరూపకం ఆద్యంతం అలరించింది.

అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గోవింద గోవిందయని కొలువరే సంకీర్తన ఆలపించారు. అనంతరం తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు శ్రీవిష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణం, రక్షాబంధనం అగ్నిప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. సర్కారు సంకల్పం, భక్తుల సంకల్పం, మధుపర్క నివేదనం, వస్త్ర సమర్పణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు.

ఆతరువాత మహా సంకల్పం, స్వామి,అమ్మవార్ల ప్రవరలు, మాంగల్యపూజ, మాంగల్య ధారణ కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు. అనంతరం ప్రధాన హోమము, లాజ హోమము, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిపారు. వారణమాయిరం, మాలా పరివర్తనం, అక్షతారోపణం జరిపి చివరగా నివేదన, మంగళ హారతులు నిర్వహించారు.

గోవింద నామ సంకీర్తనలతో గోదా కల్యాణం కార్యక్రమం ముగిసింది. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మ కార్యక్రమం వ్యాఖ్యాతగా వ్యవహరించి గోదా కల్యాణం విశిష్టతను వివరించారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు పలు సంకీర్తనలు వీనుల విందుగా ఆలపించారు.

కోడికత్తి డ్రామాలు ఆడొద్దు- వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించిన చంద్రబాబు

అమరావతి: జనవరి 16: వైసీపీ ప్రభుత్వం పై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రొంపిచర్ల ఫ్లెక్సీ వివాదంలో టీడీపీ శ్రేణుల పై కేసు నమోదు చేసిన పోలీసులు 8 మందిని అరెస్ట్ చేసి పీలేరు సబ్ జైలు లో ఉంచారు. సోమవారం అన్నమయ్య జిల్లాకు వచ్చిన చంద్రబాబు సబ్ జైలులో ఉన్న టీడీపీ నేతలను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కోడికత్తి డ్రామాలు ఆడొద్దని హెచ్చరించారు. ప్రశ్నించిన వారిని చంపేస్తున్నారని, ఏపీలో మైనార్టీలకు మనుగడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జగన్?రెడ్డి తన కార్యకర్తలను జైళ్లలో పెట్టించారని, పండగ పూట తన కార్యకర్తల కోసం జైలుకు వచ్చానని చంద్రబాబు అన్నారు. 'నీ పని.. నీ పార్టీ పని.. అయిపోయింది జగన్ రెడ్డి' అంటూ హెచ్చరించారు. టీడీపీ శ్రేణులపై పోలీసులు అతి దారుణంగా కేసులు పెట్టారని, టీడీపీ కార్యకర్తల పట్ల పోలీసులు నీచాతి నీచంగా ప్రవర్తించారంటూ మండిపడ్డారు. పోలీసుల తీరు ఉగ్రవాదులను తలపిస్తుందని, ఇది స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజమని

జిఈఎమ్‌పై మహిళా పారిశ్రామికవేత్తల విజయాన్ని పురస్కరించుకుని జి ఇ ఎమ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 16:కాన్స్టిట్యూషన్ క్లబ్ లో ఒక కార్యక్రమం జరిగింది. ఎన్ సియుఐ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి సావిత్రి సింగ్ ముఖ్య అతిథి గాహాజరయ్యారు. చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ ఆర్ కె సింగ్, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ ఎమ్ ఇ) అదనపు అభివృద్ధి కమిషనర్ డాక్టర్ ఇషితా గంగూలీ త్రిపాఠి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు

స్వయం ఉపాధి మహిళా సంఘం, భారత్ (సేవా భారత్) భాగస్వామ్యంతో జి ఇ ఎం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా పారిశ్రామికవేత్తలు, భాగస్వామ్య సంస్థలు, సంఘాలకు చెందిన వారు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై మేరాబిల్స్ సహ వ్యవస్థాపకురాలు, సిఇఒ శ్రీమతి పియా బహదూర్ ప్రజెంటేషన్, డిజిటల్ ఇన్ క్లూజన్ ద్వారా అనధికారిక ఆర్థిక వ్యవస్థలో మహిళా పారిశ్రామికవేత్తలకు కల్పించిన కొత్త అవకాశాలపై సేవా భారత్ జాతీయ కోఆర్డినేటర్ శ్రీమతి సంచితా మిత్రా ప్రజెంటేషన్, జి ఇఎమ్ అమ్మకందారుల డ్రువీకరణ పత్రాలపై లఘు చిత్రం, సేవా భారత్ ద్వారా "వాయిసెస్ ఫ్రమ్ ది గ్రౌండ్" ,"పబ్లిక్ ప్రొక్యూర్ మెంట్ లో ఉమేనియా" అనే అంశంపై విధాన నిపుణుల చర్చ ఈ కార్యక్రమంలో ప్రధానాంశాలుగా ఉన్నాయి.

2019 లో ప్రారంభించిన "వుమేనియా" చొరవ జి ఇ ఎమ్ పోర్టల్ లో అసంఘటిత రంగానికి చెందిన మహిళా పారిశ్రామికవేత్తలు , స్వయం సహాయక బృందాల(ఎస్ హెచ్ సి) భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ,మధ్యవర్తులు లేకుండా నేరుగా వివిధ ప్రభుత్వ కొనుగోలుదారులకు వారి ఉత్పత్తులను విక్రయించడానికి వీలు కల్పించింది.

హస్తకళలు ,చేనేత, ఉపకరణాలు, జనపనార ,కాయిర్ ఉత్పత్తులు, వెదురు ఉత్పత్తులు, సేంద్రీయ ఆహారాలు, సుగంధ ద్రవ్యాలు, గృహ అలంకరణ, కార్యాలయ అలంకరణలను జాబితా చేయడానికి జనరిక్ ప్రొడక్ట్ కేటగిరీలను రూపొందించారు.

మహిళా పారిశ్రామికవేత్తల నుండి సేకరించిన ఉత్పత్తుల క్యాటలాగ్ లిస్టింగ్

ప్రస్తుతం, "ఉమేనియా" అని పిలువబడే 1.44 లక్షలకు పైగా మహిళా సూక్ష్మ, చిన్న సంస్థలు (ఎమ్ఎస్ఇ) జి ఇఎమ్ పోర్టల్ లో అమ్మకందారులు ,సర్వీస్ ప్రొవైడర్లుగా నమోదు అయ్యారు. స్థూల మర్కుడైజ్ విలువ (జిఎంవి) లో రూ .21,265 కోట్ల విలువైన 14.76 లక్షల + ఆర్డర్లను నెరవేర్చాయి. ఆర్డర్ విలువ నిష్పత్తి ఉత్పత్తులలో 74 శాతం (%) ,సర్వీస్ కేటగిరీలలో 26 శాతం (%). మహిళలు తమ ఉనికిని నమోదు చేసుకున్న టాప్ ఐదు (5) ఉత్పత్తి వర్గాలలో డెస్క్ టాప్ కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్ ఐ ఎస్:13252,

స్పెషల్ టెలిఫోన్లు (స్మార్ట్ ఫోన్ ఫర్ ఐ సి డి ఎస్), స్మార్ట్ ఫోన్ అండ్ హాపర్ టిప్పర్ డంపర్ ఇంకా మ్యాన్‌పవర్ అవుట్‌సోర్సింగ్ సేవలు - కనీస వేతనం, సేవల కోసం అనుకూల బిడ్, హ్యూమన్ రిసోర్స్ అవుట్‌సోర్సింగ్ సర్వీస్, మంత్లీ బేసిస్ క్యాబ్ అండ్ టాక్సీ హైరింగ్ సర్వీసెస్, మ్యాన్‌పవర్ అవుట్‌సోర్సింగ్ సర్వీసెస్ - ఫిక్స్‌డ్ రెమ్యూనరేషన్ వంటి ఐదు ప్రధాన మైనవి ఉన్నాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ సియుఐ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి సావిత్రి సింగ్ మాట్లాడుతూ , సమాజంలో పారిశ్రామికవేత్తలుగా మహిళల భాగస్వామ్యాన్ని వివరించారు. భారతదేశంలోని ఈశాన్య ,అభివృద్ధి చెందని ప్రాంతాల్లోని సహకార సంఘాలకు స్వయం సహాయక సంఘాల నుండి మహిళల న్యాయవాద, ఔట్ రీచ్, సమీకరణ ,సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా మహిళల సామాజిక-ఆర్థిక వృద్ధికి అనుగుణంగా ఎన్ సియుఐ కోఆపరేటివ్ ఎడ్యుకేషన్ ఫీల్డ్ ప్రాజెక్టుల కార్యక్రమాలను గురించి వివరించారు. గౌరవ అతిథులు డాక్టర్ ఆర్.కె.సింగ్, డాక్టర్ ఇషితా గంగూలీ త్రిపాఠి కూడా సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళా పారిశ్రామికవేత్తల ప్రయోజనం కోసం సిడ్బీ, ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ ద్వారా అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాల గురించి హాజరైన వారికి వివరించారు.

ఎసిఇఒ అండ్ సిఎఫ్ఒ శ్రీ వై కె పాఠక్,

జి ఇఎమ్ లో సామాజిక సమ్మిళితం ప్రధాన విలువగా పేర్కొన్నారు. ప్రభుత్వ కొనుగోలుదారులతో "ఉమేనియా" చొరవ అద్భుతమైన విజయంపై మహిళా పారిశ్రామికవేత్తలందరినీ అభినందించారు. ముఖ్యంగా వ్యాపార వర్గాల సభ్యులకు, వర్ధమాన, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు , మహిళలు, గిరిజన, ఎస్సీ, ఎస్టీ ఎంఎస్ఇలు, స్వయం సహాయక సంఘాలు, చేతివృత్తులు, నేత కార్మికులు ,స్టార్టప్ లు ప్రదర్శించిన ఉత్సాహానికి, జి ఇ ఎమ్ పోర్టల్ లో పాల్గొన్నందుకు అభినందించారు.

పబ్లిక్ ప్రొక్యూర్ మెంట్ మార్కెట్లను యాక్సెస్ చేసుకోవడంలో సవాళ్లను ఎదుర్కొంటున్న మహిళా ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ను సమాజం అంచుల్లో అభివృద్ధి చేయడం, మహిళా యాజమాన్యంలోని, నేతృత్వంలోని ఎంఎన్ ఈలు, గిరిజన పారిశ్రామికవేత్తలు, దివ్యాంగులు, స్టార్టప్ లు, స్వయం సహాయక బృందాలు, హస్తకళాకారులు ,నేత కార్మికులు వంటి తక్కువ సేవలందించే విక్రేత సమూహాల లింగ సమ్మిళిత ఆర్థిక వృద్ధిని సాధించడానికి కృషి చేయడం "వుమేనియా" లక్ష్యం. మహిళా యాజమాన్యంలోని ,నేతృత్వంలోని

ఎం ఎస్ ఇ ల కోసం ప్రభుత్వ సేకరణలో మూడు (3) శాతం (%) లక్ష్యాన్ని నిర్దేశించే ప్రభుత్వ చొరవకు "వుమేనియా" చక్కగా సరిపోతుంది.

జి ఇఎమ్ లో "ఉమేనియా" ప్రమోషన్ కోసం కొత్త వ్యాపార ప్రక్రియలు ,ఫంక్షనాలిటీలను అభివృద్ధి చేయడానికి అమలు చేయడానికి జి ఇఎమ్ అనేక చర్యలు తీసుకుంది.

గుర్తించదగిన దశలలో ఇవి ఉన్నాయి: హస్తకళలు, చేనేత, ఖాదీ ,సృజనాత్మక ఉత్పత్తుల అంతరాయం లేని జాబితా కోసం ప్రత్యేక ఉత్పత్తి కేటగిరీలను అభివృద్ధి చేయడం, తక్కువ సేవలందించే విక్రేత సమూహాల నుండి ఉత్పత్తులను ప్రోత్సహించడానికి జిఈఎమ్ అవుట్ లెట్ స్టోర్లను సృష్టించడం, ,ఎస్సీ/ ఎస్టీ పారిశ్రామికవేత్తలు తయారు చేసిన ఉత్పత్తులను వేరు చేయడానికి మార్కెట్ ఫిల్టర్లు ,మార్కెట్ ఐకాన్ లు, ప్రభుత్వ కొనుగోలుదారులకు "వుమేనియా" ప్రత్యేకంగా తయారు చేసిన ఉత్పత్తులను గుర్తించడంలో సహాయపడటం, పోర్టల్ లో కొత్త సర్వీస్ వర్టికల్ "స్టిచింగ్ అండ్ టైలరింగ్ సర్వీసెస్" ను ప్రారంభించడం. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సిబ్బందికి ,ప్రభుత్వ కార్యాలయాలకు కార్యాలయ అలంకరణ/ ఉపకరణాలు, ఆశా/ అంగన్ వాడీ కార్యకర్తలు, పాఠశాలలు, ఆసుపత్రులు, రాష్ట్ర పోలీసులు, పారా మిలటరీ దళాలు, కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతరులకు యూనిఫాంలు అందించడానికి అద్భుతమైన హైపర్-లోకల్ "మార్కెట్లకు ప్రాప్యత" అవకాశాలు ఉన్నాయి.

మహిళా నేతృత్వంలోని సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వ సేకరణలో శిక్షణ, సహాయం, వీలు కల్పించేందుకు స్వయం ఉపాధి మహిళా సంఘం (సేవా)తో, పబ్లిక్ ప్రొక్యూర్ మెంట్ లో సర్వీస్ ప్రొవైడర్లుగా మహిళలకు శిక్షణ ఇవ్వడానికి ఉషా సిలాయ్ పాఠశాలతో జీఈఎం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. స్థానిక సంస్థలు, సహకార సంఘాలు, పంచాయితీరాజ్ సంస్థలు వంటి చివరి మైలు భాగస్వాములు, కార్పొరేట్లు, ప్రైవేట్ కంపెనీలు, కళాశాలలు, శాస్త్ర ,సాంకేతిక పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు వంటి ప్రభుత్వ సేకరణ వాటాదారులు, "ఉమేనియా" చొరవ వృద్ధి ,విజయం నుండి ప్రయోజనం పొందుతారు.

మహిళా పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న "మార్కెట్లకు ప్రాప్యత", "ఫైనాన్స్ ప్రాప్యత" "విలువ-జోడింపుకు ప్రాప్యత" అనే మూడు సవాళ్లను పరిష్కరించడానికి "ఉమేనియా" చొరవ ప్రయత్నిస్తుంది. భారతదేశంలోని చివరి మైలు ఉత్పత్తిదారులు ,సర్వీస్ ప్రొవైడర్ల ఉపయోగించని వ్యవస్థాపక శక్తిని స్థానిక ప్రభుత్వ కొనుగోలుదారులతో అనుసంధానించడానికి ప్రయత్నిస్తుంది.

ఇది హైపర్-లోకల్ సేకరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా ప్రభుత్వ "వోకల్ ఫర్ లోకల్" ,"మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమాల ద్వారా స్థానిక విలువ-గొలుసులను ఏకీకృతం చేస్తుంది, తద్వారా స్వయం సమృద్ధ "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళుతుంది.

24న కొండగట్టులో 'వారాహి'కి పవన్ కల్యాణ్ ప్రత్యేక పూజలు

హైదరాబాద్, జనవరి 16: ఈ నెల 24వ తేదిన జనసేనాని పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్నను దర్శించుకోనున్నారు.. ఏపీలో తలపెట్టిన బస్సు యాత్ర కోసం సిద్ధం చేసి వారాహి వాహనానికి కూడా అదే రోజు పుణ్యక్షేత్రం కొండగట్టులో పూజలు జరిపించనున్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. 2009లో ఎన్నికల ప్రచారం కోసం ఇక్కడికి వచ్చినప్పుడు హైటెన్షన్ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం జరగ్గా, కొండగట్టు అంజనేయస్వామి కటాక్షంతోనే ప్రమాదం నుంచి బయటపడినట్టు పవన్ కల్యాణ్ ప్రగాఢంగా విశ్వసిస్తారని వివరించింది. అందుకే తాను తలపెట్టే అతి ముఖ్యమైన కార్యక్రమాలు కొండగట్టు ఆలయం నుంచే ప్రారంభించడాన్ని ఆయన శుభసూచకంగా భావిస్తారని ఆ ప్రకటనలో వెల్లడించింది.

"ఈ క్రమంలో రాజకీయ క్షేత్ర పర్యటనల కోసం రూపొందించిన వారాహిని ఇక్కడ నుంచే ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం తెలంగాణ జనసేనకు చెందిన ముఖ్యనేతలతో సమావేశం అవుతారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ అనుసరించే వ్యూహం, చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించి దిశానిర్దేశం చేస్తారు" అని ఆ ప్రకటనలో జనసేన పార్టీ వివరించింది.

అంతేకాదు, ఇదే రోజున అనుష్ఠ నరసింహ యాత్ర (32 నారసింహ క్షేత్రాల సందర్శన)ను ప్రారంభించాలని పవన్ కల్యాణ్ సంకల్పించినట్టు తెలిపింది. ఇందులో భాగంగా తొలుత ధర్మపురిలోని శ్రీలక్ష్మీ నారసింహ క్షేత్రంలో పూజలు జరిపి శ్రీకారం చుడతారని, ఆ క్రమంలో మిగిలిన 31 నారసింహ క్షేత్రాలను సందర్శిస్తారని వెల్లడించింది.

2వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకున్న సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిఆర్

న్యూఢిల్లీ, జనవరి 16:సిఎస్ఐఆర్- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ అండ్ పాలసీ రీసెర్చ్ (సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్‌సిఆర్) 13 జనవరి 2023న తన 2వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంది. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ డ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్)లో భాగమైన ఎన్ఐఎస్‌సిఆర్ ఒక ప్రయోగశాల. రెండు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సిఎస్ఐఆర్ సంస్థలైన సిఎస్ఐఆర్ - నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ రీసోర్సెస్ (సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్‌సిఎఐఆర్), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ డెవలప్‌మెంట్ స్టడీస్ (సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌టిఎడిఎస్) అన్న రెండు సంస్థలు 14 జనవరి 2021న విలీనం కావడంతో సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిఆర్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి, సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిఆర్ శాస్త్రీయ విధాన పరిశోధన, శాస్త్రీయ సమాచార మార్పిడి రంగంలో అంతర్జాతీయంగా గౌరవాన్ని అందుకునే సంస్థగా అవతరించేందుకు ఈ రెండు పూర్వ సంస్థల సుసంపన్నమైన 100 సంవత్సరాల వారసత్వాన్ని, అంతర్గతంగా వాటికి గల బలమైన సామర్థ్యాలను ఉపయోగించుకొని తన కార్యకలాపాలను నిర్దేశించింది. తన కృషి ద్వారా అందరు భాగస్వాములలో నూతన సంస్థ శాస్త్ర, సాంకేతిక డ ఆవిష్కరణ (ఎస్‌టిడఐ) విధాన అధ్యయనాలు, శాస్త్రీయ సమాచార వ్యాప్తిని ప్రోత్సహించేందుకు, శాస్త్ర, సాంకేతిక, పరిశ్రమ, సమాజపు వినిమయసీమకు ఒక వంతెనగా వ్యవహరించడంలో ముందడుగు వేసింది.

వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రంజనా అగర్వాల్ (కుడి వైపు చివర)

తన స్వాగతోపన్యాసంలో సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రంజనా అగర్వాల్ ఎన్ఐఎన్‌సిఆర్ బలాలను, సుసంపన్నమైన వారసత్వాన్ని చర్చించారు. సమాజానికి వాటిని ప్రత్యక్షంగా కనిపించేలా, అనుభవనీయంగా, ఫలవంతం అయ్యేందుకు మన కార్యకలాపాలను పెంచుతూ పోవాలని ఆమె అన్నారు.

అనంతరం ఐఐటి బాంబే, ఫిజిక్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డ సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిఆర్ పరిశోధనా మండలి చైర్‌పర్సన్ ప్రొఫెసర్ బి.ఎన్. జగతప్ వ్యవస్థాపక దినోత్సవ ఉపన్యాసాన్ని చేశారు. ఆయన ఇంగ్లీషు విద్యా చట్టం 1835 నుంచి నూతన విద్యావిధానం 2020 పరిణామాన్ని వివరించారు. ఆయన ఉపన్యాసం ఆలోచనాత్మకంగా, ఉత్తేజకరంగా ఉంది.

ఈ ప్రత్యేక సందర్భంగా, అనేక శాస్త్రీయ ప్రచురణలను విడుదల చేశారు. - ఇండస్ట్రీ 4.0ః ఎ వే ఫార్వార్డ్ ఫర్‌సెల్ఫ్ రిలయెన్స్ అండ్ సస్టైనబిలిటీ (పరిశ్రమ 4.0ః స్వయం సమృద్ధి డ సుస్థిరతకు ఒక మార్గం) పై దృష్టిపెట్టిన జర్నల్ ఆఫ్ సైంటిఫిక్ డ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (జెఎస్ఐఆర్) ప్రత్యేక సంచికను విడుదల చేశారు. వీటితో పాటుగా, టి ఆర్ ఎల్ అసెస్‌మెంట్ బులిటెన్, సైన్స్ డ టెక్నాలజీ క్విజ్ః సెలిబ్రేటింగ్ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, ట్రెజర్ ఆఫ్ ఇండియన్ ట్రెడిషన్స్ అన్న శీర్షిక కలిగిన ఫ్లిప్ బుక్‌లను కూడా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్‌విఎన్‌టిఐకె ఫోటోగ్రఫీ పోటీ విజేతల పేర్లను కూడా ప్రకటించారు. ఈ పోటీని 2022లో నిర్వహించారు.

వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా, సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్‌సిఆర్ కు చెందిన పిహెచ్‌డి విద్యార్థులు తమ పరిశోధన, ఫలితాలను పోస్టర్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్‌సిఆర్ సీనియర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ యోగేష్ సుమన్ వందన సమర్పణ చేశారు.

"శాస్త్రీయంగా ధృవీకరించిన భారతదేశ సాంప్రదాయిక విజ్ఞానాన్ని సమాజానికి అందించడం (స్వస్తిక్)" కోసం భారతీయ నిర్మాణ వారసత్వ ఉప సంఘం మొట్టమొదటి సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 16:"శాస్త్రీయంగా ధృవీకరించిన భారతదేశ సాంప్రదాయిక విజ్ఞానాన్ని సమాజానికి అందించడం (స్వస్తిక్)" అనే జాతీయ స్థాయి కార్యక్రమంలో భాగంగా, జనవరి 13, 2023న ఉదయం 11 గంటలకు, భారతీయ నిర్మాణ వారసత్వ ఉప సంఘం మొట్టమొదటి సమావేశాన్ని సీఎస్ఐఆర్-ఎస్ఐఎస్‌పీఆర్ నిర్వహించింది. ఉప సంఘం సభ్యులు, సీఎస్ఐఆర్-ఎస్ఐఎస్‌పీఆర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత సంవత్సరంలో స్వస్తిక్ పురోగతిని కమిటీ సభ్యులు ప్రశంసించారు. గృహ, నీటి పంపిణీ వ్యవస్థలు, పట్టణ నాగరికతకు సంబంధించిన ప్రాచీన పద్ధతులను ప్రచారం చేసే చర్యలను సభ్యులు ప్రతిపాదించారు. నిర్మాణాల శాస్త్రీయ ధ్రువీకరణ ప్రమాణాలను కూడా ఈ సమావేశంలో చర్చించారు. భారతదేశ నిర్మాణాల చరిత్ర గురించి చర్చలు, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. నిర్మాణ వారసత్వం మీద ప్రత్యేక సంచికను ప్రచురించే అంశాన్ని ఇండియన్ జర్నల్ ఆఫ్ ట్రెడిషనల్ నాలెడ్జ్ పరిగణనలోకి తీసుకోచ్చని కూడా సూచించారు. స్వస్తిక్ కథనాలను ఉపాధ్యాయులతో పంచుకోవాలని, సాంప్రదాయిక విజ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి వాటిని తరగతి గదిలో బోధించాలని కమిటీ సిఫార్సు చేసింది. దీంతోపాటు, సాంప్రదాయిక విజ్ఞానంపై పని చేసే సంస్థలను సంప్రదించాలని, స్వస్తిక్ కథనాలను సేకరించడానికి వారి అధ్యయనాలను ఉపయోగించుకోవాలని సూచించారు. స్వస్తిక్ కథనాలకు సమాచారాన్ని అందించడానికి కమిటీ సభ్యులను కేటాయించారు.

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్వభావ మార్పులు వేగవంతం: శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, జనవరి 16:ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) స్వభావ మార్పుల ప్రక్రియను వేగంగా చేపట్టాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, జౌళి, వాణిజ్యం డ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం చేయడం తద్వారా సంస్థ దేశంలోని ప్రజలకు, పేదలకు మరియు రైతులకు మెరుగ్గా సహాయం చేయడం కొనసాగించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ రోజు ఇక్కడ ఎఫ్‌సీఐ సంస్థ 59వ వ్యవస్థాపక దినోత్సవంలో మంత్రి ప్రారంభోపన్యాసం చేశారు. ఎఫసీఐ మరియు సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (సి.డబ్ల్యు.సి) యొక్క పరివర్తనను ప్రతి వారం పర్యవేక్షించవలసిందిగా, పక్షంవారీ ప్రాతిపదికన స్థితిని అప్‌డేట్ చేయాలని ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ కార్యదర్శిని మంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. పరివర్తన ప్రక్రియకు నహకరించని, జాప్యం చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ గోయల్ అన్నారు. ఎఫ్‌సీఐలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులపై కొనసాగుతున్న దర్యాప్తు గురించి శ్రీ గోయల్ మాట్లాడుతూ, ఇది సంస్థకు మేల్కొలుపు పిలుపు అని.. అవినీతి కార్యకలాపాలకు పాల్పడిన వారిని విడిచిపెట్టబోమని అన్నారు. అవినీతిని ఏ మాత్రం సహించకూడదన్న సూత్రాన్ని ఎఫ్‌సీఐ అనుసరిస్తోందని వివరించారు. ఎఫ్‌సీఐ అధికారులు, సిబ్బంది ఏదైనా అవినీతికి పాల్పడితే తెలియజేయాలని పిలుపునిచ్చారు. అవినీతి కార్యకలాపాలను గురించి సమాచారం అందించి అప్రమత్తం చేసే యంత్రాంగాన్ని సంస్థాగతీకరించాలని శ్రీ గోయల్ కార్యదర్శిని ఆదేశించారు. కోవిడ్ మహమ్మారి విస్తరించి ఉన్నప్పటికీ, దేశంలో ఎవరూ ఆకలితో నిద్రపోలేదని ఆయన వివరించారు. "ప్రధాన్ మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన" (పీఎంజీకేఏవై) కింద ఆహార ధాన్యాల సజావుగా సరఫరా అయ్యేలా కోవిడ్మహమ్మారి సమయంలో ఎఫ్‌సీఐ ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార సరఫరా గొలుసు వ్యవస్థను చేపట్టిన విధానాన్ని శ్రీ గోయల్ ప్రశంసించారు. ఆహార భద్రత, ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడం, ద్రవ్యోల్బణం నియంత్రణ తదితర అంశాల్లో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ ఏడాదికి సంబంధించిన బియ్యం సేకరణ మెరుగ్గా ఉన్నాయని, రాబోయే సీజన్‌లో గోధుమల సేకరణ మరింతగా మెరుగ్గా సాగాలని తాను ఎదురు చూస్తున్నానని శ్రీ గోయల్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరైన గౌరవనీయులైన కేంద్ర సహాయ మంత్రి శ్రీమతి సాధ్వి నిరంజన్ జ్యోతి, మహమ్మారి సమయంలో దేశంలోని ప్రతి ప్రాంతంలోనూ, ముఖ్యంగా సమాజంలోని బలహీన వర్గాలకు ప్రధానమంత్రి దార్శనికత పథకం పీఎంజీకేఏవై కింద తగినంత ఆహార ధాన్యాల సరఫరాను నిర్ధారించడం ద్వారా ఎఫ్‌సీఐ చేపట్టిన అద్భుతమైన పనిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.పి.డి కార్యదర్శి శ్రీ సంజీవ్ చోప్రా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడానికి, ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన సేవలను అందించే వ్యవస్థను నిర్ధారించాలని ఎఫ్‌సీఐ సంస్థ సీఎండీ శ్రీ అశోక్ కె.కె. మీనాను ఆదేశించారు.

వివేకానందరెడ్డి హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు

-గంగిరెడ్డికి మంజూరైన బెయిల్ రద్దు విచారణను తెలంగాణ హైకోర్టుకు బదిలీ

న్యూ డిల్లీ జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మాజీ మంత్రి మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడు గంగిరెడ్డి బెయిల్ రద్దు వ్యవహారంపై తీర్పు ఇచ్చింది. గంగిరెడ్డికి మంజూరైన బెయిల్ రద్దు అంశంపై విచారణను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేసింది.ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ మంజూరు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ హైకోర్టులో మరోసారి విచారణ జరపాలని సుప్రీంకోర్టు సూచించింది. ఇటీవల వివేకా మర్డర్ కేసు విచారణనున తెలంగాణ హైకోర్టుకు సుప్రీంకోర్టు బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెయిల్ రద్దు అంశాన్ని కూడా తెలంగాణ హైకోర్టులో తేల్చాలని దేశ అత్యున్నత స్థానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది.నిందితుడు నాన్ బెయిలబుల్ నేరానికి పాల్పడినప్పుడు చార్జిషీటు దాఖలు కాలేదన్న కారణంతో కేసులోని మెరిట్స్ను పరిగణలోకి తీసుకోకుండా డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయడం తగదని సుప్రీంకోర్టు తెలిపింది.

కేసులోని మెరిట్స్ ఆధారంగా బెయిల్ అంశంపై మరోసారి విచారణ చేపట్టాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. డిఫాల్ట్ బెయిల్ రద్దు కాదంటూ ఏపీ హైకోర్టు తీర్పునివ్వడాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం తప్పుబట్టింది. డిఫాల్ట్ బెయిల్ పొందిన వ్యక్తి విచారణకు సహకరించని పక్షంలో బెయిల్ రద్దు చేసే అవకాశం ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.సార్వత్రిక ఎన్నికల ముందు 2019 మార్చి 19న వివేకాను దారుణంగా హత్య చేశారు. ఈ కేసులో ఎర్రగంగిరెడ్డి కీలక నిందితుడు అనే విషయం తెలిసిందే. ప్రస్తుతం గంగిరెడ్డి బెయిల్పై ఉన్నాడు. పులివెందులలోనే నిర్భయంగా తిరుగుతున్నాడు.ఈ నేపథ్యంలో ఎర్ర గంగిరెడ్డికి కింది కోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ సీబీఐ అధికారులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ హైకోర్టు కూడా కింది కోర్టు బెయిల్ ఇవ్వడాన్ని సమర్థించింది.ఈ నేపథ్యంలో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును పలుమార్లు విచారించిన సుప్రీంకోర్టు తాజాగా బెయిల్ వ్యవహారాన్ని కూడా తెలంగాణ హైకోర్టుకు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

ఎస్వీ గోశాలలో ఘనంగా గోపూజ మహోత్సవం

తిరుపతి, జనవరి 16: తిరుపతి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో కనుమ పండుగ సందర్భంగా సోమవారం గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి వేణుగానం, 8 నుండి 9 గంటల వరకు తిరుమలశ్రీ వేంకటేశ్వర వేదపాఠశాల విద్యార్థులు వేద పారాయణం జరిపారు. ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజన, కోలాటాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు.

ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీ వేణుగోపాల స్వామివారి సన్నిధిలో గోపూజ, వేణుగోపాల స్వామి హారతి, తులసి పూజ, గొబ్బెమ్మ వేడుక, గజపూజ, అశ్వపూజ, వృషభ పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆతరువాత భక్తులకు శ్రీవేణుగోపాల స్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేశారు . సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు అధితులు బహుమతులు పంపిణీ చేశారు. టీటీడీ ఈవో శ్రీ ధర్మారెడ్డి, జేఈవో సదా భార్గవి, గోశాల డైరెక్టర్ డ

మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డికి తృటిలో తప్పిన ప్రమాదం..

చిత్తూరు, జనవరి 16: ఏపీ మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలకు పెను ప్రమాదం తప్పింది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి మండలం చెన్నముక్కపల్లె రింగ్ రోడ్‌పై ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిలు తృటిలో ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో ఎంపీ మిథున్ రెడ్డి వ్యక్తిగత సిబ్బంది గాయపడ్డారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలు ఒకే కారులో బంధువుల ఇంటికి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వారులోని వాహనాన్ని ఎదురుగా వచ్చిన కారు ఢకొట్టింది. ఈ ప్రమాదంలో మంత్రి కాన్వారులోని కారు పల్టీలు కొట్టింది. కారులో ఉన్న మిథున్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి, భద్రత సిబ్బందికి గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలు ప్రమాదం నుండి తటిలో తప్పించుకున్నారు.

విలువల్లేని రాజకీయాల్లో ఇమడలేను

-దగ్గుబాటి వెంకటేశ్వరరావు వెల్లడి

బాపట్ల జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); "డబ్బుతో కూడిన రాజకీయాలతో విసుగు చెందాం. అందుకనే ఇక మా కుటుంబంలో నేను, మా కుమారుడు రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాం" అని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రకటించారు. బాపట్ల జిల్లా ఇంకొల్లులో జరుగుతున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఆయన శనివారం ముఖ్య అతిథిగా మాట్లాడారు. "మా ఇంకొల్లు వచ్చాను... మా ప్రజలకు నా మనసులో మాట చెప్పాలి. కొన్ని రాజకీయ విషయాలు మాట్లాడతాను. ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో మేం ఇమడలేమని నిర్ణయించుకున్నాం. లేచిన దగ్గర నుంచి నిత్యం డబ్బుతో నడిచే రాజకీయాలు నేను మనసు చంపుకొని చేయలేను. అవసరమైతే, ప్రజాసేవ చేయాలనుకుంటే ఎటువంటి పదవులు లేకపోయినా నాకు అవకాశం ఉన్న మేరకు సొంతంగా చేస్తా. గతానికి, ప్రస్తుతం ఉన్న రాజకీయాలకు పోలికలేదు. ఇప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు లేవు" అని దగ్గుపాటి అన్నారు. ఆయన సంక్షిప్త ప్రసంగం విన్న మండల స్థాయి నాయకులు, దగ్గుబాటి అభిమానులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి ...!

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ .

సంగారెడ్డి, జనవరి 16(నేటి నిజం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (13) ఫిర్యాదులు అందాయి. ప్రజావాణికి అతి తక్కువ సంఖ్యలో ఫిర్యాదుదారులు వచ్చారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఒ, తదితరులు పాల్గొన్నారు.

సేవకు గుర్తింపుగా తోట రామ్ కుమార్ కు ఇంటర్నేషనల్ పీస్ అవార్డు

- అవార్డు వరించడం పట్ల అభినందనలు

రాజన్న సిరిసిల్ల, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): టి ఆర్ కెట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్నారై డాక్టర్ తోట రామ్ కుమార్ ను 13వ ఇంటర్నేషనల్ పీస్ అవార్డుతో పాటు యునైటెడ్ స్టేట్స్ గ్లోబల్ ఎక్సెన్స్ అవార్డుకు ఎంపిక చేశారు. ఇప్పటికే డాక్టర్ తోట రామ్ కుమార్ చేసిన సేవలకు డాక్టరేట్ పట్టాతో పాటు పలు రకాల సంస్థలు విశిష్ట సేవా పురస్కారాలను అందజేశాయి. తాజాగా డాక్టర్ తోట రామ్ కుమార్ ను ఇంటర్నేషనల్ పీస్ అవార్డు వరించడం పట్ల పలువురు ఆయనను అభినందనలతో ముంచెత్తుతున్నారు . ఎడారి దేశమైన దుబాయిలో దేశంలోనే అత్యంత ప్రతిభావంతమైన టాప్ టెన్ వ్యాపారవేత్తలలో ఒకటిగా నిలిచాడు. అంతేకాకుండా తన మాతృ భూమికి ఏదైనా చేయాలన్న సంకల్పంతో తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వేములవాడలో టీ. ఆర్. కె. ట్రస్టు స్థాపించి విశేషమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తన మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్నాడు. వీటిని గుర్తించిన యునైటెడ్ స్టేట్స్ గ్లోబల్ ఎక్సెన్స్ సంస్థ అవార్డును అందజేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు.

భారత జియోస్పేషియల్ రంగంలో ఆవిష్కరణలు, అంకుర సంస్థలను ప్రోత్సహించడానికి "జియోస్పేషియల్ హ్యాకథాన్" ప్రారంభించిన మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జనవరి 16:2023 మార్చి10 వరకు జరగనున్న "జియోస్పేషియల్ హ్యాకథాన్".. రెండు విభాగాల్లో నాలుగు విజేతల ఎంపిక కోసం రీసెర్చ్ ఛాలెంజ్ మరియు స్టార్ట్-అప్ ఛాలెంజ్ జియోస్పేషియల్ సెలెక్ట్ ప్రాబ్లమ్ కోసం హ్యాకథాన్ ఛాలెంజ్ నిర్వహణనూతనంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటవుతున్న అంకుర సంస్థలు భారతదేశ భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు కీలకం: డాక్టర్ జితేంద్ర సింగ్ప్రభుత్వం, పరిశ్రమలు మరియు శాస్త్రీయ రంగాల మధ్య ఆరోగ్యకరమైన సమన్వయం ఆర్థిక ఉత్పత్తిని గణనీయంగా పెంచుతుంది.. డాక్టర్ జితేంద్ర సింగ్ 2030 నాటికి భారతదేశం 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందడానికి సహకారం .. డాక్టర్ జితేంద్ర సింగ్

భారతదేశ ఆర్థిక పురోగతికి నూతనంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటవుతున్న అంకుర సంస్థలు తోడ్పడతాయని కేంద్ర రాష్ట్ర మంత్రి శాస్త్ర, సాంకేతిక, భూ శాస్త్ర, సిబ్బంది వ్యవహారాలు, పెన్షన్, ప్రజా ఫిర్యాదులు, అణుశాస్త్రం, అంతరిక్ష వ్యవహారాల శాఖ సహాయ (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. "జియోస్పేషియల్ హ్యాకథాన్"ను డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు ఉదయం ప్రారంభించారు. "జియోస్పేషియల్ హ్యాకథాన్'' ప్రారంభించిన అనంతరం మాట్లాడిన డాక్టర్ జితేంద్ర సింగ్ భారతదేశ భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు అంకుర సంస్థలు కీలకమని అన్నారు.

జియోస్పేషియల్ రంగంలో ఆవిష్కరణలు, అంకుర సంస్థలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో హ్యాకథాన్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని దేశ భౌగోళిక ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు.

దేశ జనాభాలో సగం మంది 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు ఉన్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ వయస్సు లో ఉన్నవారు అనేక ఆకాంక్షలు కలిగి ఉంటారని అన్నారు. 2022లో యునికార్న్ క్లబ్‌లో 100వ భారతీయ స్టార్ట్-అప్‌ను జోడించి భారతీయ స్టార్ట్-అప్ రంగం ఆర్థిక వ్యవస్థ ఒక ప్రధాన మైలురాయిని దాటిందని అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత కు అనుగుణంగా భౌగోళిక విప్లవం దిశగా భారతదేశం దూసుకుపోతోంది అని మంత్రి అన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు మరియు శాస్త్రీయ రంగాల మధ్య సమన్వయం దేశ ఆర్థిక పురోగతికి సహకరిస్తుందని అన్నారు. ఈ అభివృద్ధి 2030 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లుగా మారడానికి సహాయపడుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

జియోస్పేషియల్ హ్యాకథాన్ కార్యక్రమాన్ని రూపొందించి నిర్వహించిన కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, ఐఐటీ హైదరాబాద్ మరియు మైక్రోసాఫ్ట్ ఇండియా, సర్వే ఆఫ్ ఇండియా లను డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు. భారతదేశ జియోస్పేషియల్ వ్యూహం, విధాన రూపకల్పనకు జియోస్పేషియల్ హ్యాకథాన్ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. రాబోయే కాలంలో భౌగోళిక రంగంలో భారతదేశం స్వావలంబన సాధించడానికి జియోస్పేషియల్ హ్యాకథాన్ ఉపయోగపడుతుందని అన్నారు. భారతదేశం అంతటా వివిధ పేర్లు మరియు ఆచారాల తో జరుపుకునే పవిత్రమైన మకర సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొన్న భాగస్వామ్య సంస్థలు, విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు మరియు నిపుణులను ఆయన అభినందించారు.

ప్రభుత్వ మరియు ప్రైవేట్ భౌగోళిక రంగాల మధ్య భాగస్వామ్యాన్నిప్రోత్సహించి దేశ జియోస్పేషియల్ స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా హ్యాకథాన్ జరుగుతుంది అని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు 2030 సాధించడానికి సమర్థవంతమైన విధాన అభివృద్ధి, ప్రణాళిక, సమర్థంగా అమలు చేసే విశ్వసనీయమైన జియోస్పేషియల్ సమాచారాన్ని కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

2020లో అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగానికి భాగస్వామ్యం చేయాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో జియోస్పేషియల్ సెక్టార్‌ను సరళీకరించడానికి, ప్రజాస్వామ్యీకరించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. జాతీయ జియోస్పేషియల్ విధానాన్ని ప్రారంభించడంతో భారతదేశం మొత్తం భౌగోళిక రంగంలో వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహించే మార్గంలో నడుస్తుంది అని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న పోటీని తట్టుకునే విధంగా భారతదేశ జియోస్పేషియల్ రంగం అభివృద్ధి చెందుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

ఐక్యరాజ్యసమితి వరల్డ్ జియోస్పేషియల్ ఇన్ఫర్మేషన్ కాంగ్రెస్ 2022 ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పంపిన సందేశాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. "భౌగోళిక సాంకేతిక దేశం అంతటా ఎవరినీ వదలకుండా కలుపుకుపోయే విధంగా పని చేస్తోంది" అని ప్రధానమంత్రి తన సందేశంలో పేర్కొన్నారని మంత్రి తెలిపారు.

క్లౌడ్, ఓపెన్ ఏపిఐ లు, డ్రోన్ ఆధారిత మ్యాపింగ్, షేరింగ్ మరియు ఇంటిగ్రేషన్ వంటి ఆధునిక జియోస్పేషియల్ సాంకేతిక అంశాల అభివృద్ధి కోసం సర్వే ఆఫ్ ఇండియా డేటా ప్రాసెసింగ్, పరిష్కార మార్గాల అన్వేషణ, సర్వీసింగ్ ఛాలెంజ్‌ని ప్రతిపాదించింది. దీని ద్వారా ఎంపిక చేసిన సంస్థలను సమస్య పరిష్కారం కోసం సంస్థలను ఎంపిక చేస్తారు.

"జియోస్పేషియల్ హ్యాకథాన్" 2023 మార్చి 10 వరకు జరుగుతుంది. జియోస్పేషియల్ రంగంలో ఎంపిక చేసిన సమస్యల పరిష్కారం సూచించే నలుగురు విజేతల ఎంపిక కోసం రెండు సవాళ్లు- రీసెర్చ్ ఛాలెంజ్ మరియు స్టార్ట్-అప్ ఛాలెంజ్ ఉంటాయి.

శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఛాలెంజ్ సమయంలో సమాచారాన్నివిశ్లేషించడానికి, డేటా ప్రాసెసింగ్, పరిష్కారం , సర్వీసింగ్ పరికరాలు రూపొందించడానికి వివిధ జియోస్పేషియల్ డేటాసెట్‌లు పాల్గొనే వారందరికీ అందుబాటులో ఉంటాయని అన్నారు. 'ఓపెన్ ఇన్నోవేషన్' మరియు 'ఓపెన్ డేటా షేరింగ్' అనే అంశాల ప్రాతిపదికన రూపొందిన కార్యక్రమం భారతదేశంలో జియోస్పేషియల్ రంగంతో సంబంధం ఉన్నవారందరికీ ప్రయోజనం కలిగించే అవకాశం ఉందని ఆయన అన్నారు.

సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా శ్రీ సునీల్ కుమార్ తన ప్రసంగంలోవిద్యా రంగం , అంకుర సంస్థలు , వర్తమాన సాంకేతిక నిపుణులు, భౌగోళిక నిపుణుల నుంచి వినూత్న ఆలోచనలు మరియు పరిష్కారాలు సమీకరించడం ద్వారా సర్వే ఆఫ్ ఇండియా ఎదుర్కొంటున్న కొన్ని సాధారణ సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుందని అన్నారు. భారతదేశం మరియు ఇతర జియోస్పేషియల్ సమాచార సేకరణ సంస్థలు, పరిష్కార మార్గాలు అందిస్తున్న సంస్థలతో దేశం ఎదుర్కొంటున్న కీలక సవాళ్లు పరిష్కరించి దేశాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

ఈరోజు జరిగిన కార్యక్రమంలోఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.జె. నారాయణన్, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ రమేష్ లోగనాథన్, మైక్రోసాఫ్ట్ ఇండియా పబ్లిక్ సెక్టార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ నవతేజ్ బాల్ , శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ సలహాదారు డాక్టర్ అనితా గుప్తా కూడా పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలు ముగ్గులు : ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

మెదక్, జనవరి 16 (నేటిని జం ప్రతినిధి): తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఏకత్వంలో భిన్నత్వంలో కలిసిపోతాయని మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు అబీద్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలే ఇందుకు నిదర్శనమని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముత్తంగి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు అబిద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది మహిళలు వివిధ రూపాలలో వేసిన ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు ప్రజలు నిర్వహించుకునే ముఖ్య పండుగలో సంక్రాంతి ఒకటని ఈ పండుగ సందర్భంగా మహిళలకు ప్రతి సంవత్సరము అబిద్ ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిహెచ్ ప్రభాకర్ గుప్తా. మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ సత్తార్. మేరాజ్ ఖాన్. ఎండి కమురుద్దీన్. ఖాదర్. రవి. ఎండి సోన్ ఖాన్. ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

జనవరి 19 నుంచి జిల్లాలలో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం...!

-జనవరి 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారు.

-కంటి వెలుగు క్యాంపుకు షెడ్యూల్ ప్రకారం ప్రజలు వచ్చేలా ప్రణాళిక చేసుకోవాలి.

-కంటి వెలుగు క్యాంపులకు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రావాలి.

-కంటి వెలుగు విజయవంతానికి అన్ని శాఖలు సంపూర్ణ సహకారం అందించాలి.

-రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి హరీష్ రావు.

సంగారెడ్డి, జనవరి 16 (నేటి నిజం ప్రతినిధి) కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి

జనవరి 19న ఉదయం 9 గంటలకు జిల్లాలలో కంటి వెలుగు

కార్యక్రమం ప్రారంభించాలని రాష్ట్ర ఆర్థిక వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి హరీష్ రావు కలెక్టర్ లకు ఆదేశించారు.సోమవారం మంత్రి హరీష్ రావు , రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి , డీజిపి అంజనీ కుమార్, వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ విషయమై తీసుకోవాల్సిన చర్యల పై జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో పోలీసుశాఖ తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.

జనవరి 18న ఖమ్మం లో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారని, మిగిలిన 32 జిల్లాల్లో జనవరి 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు,జడ్పీ చైర్మన్లు, జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.

జిల్లాలలో కలెక్టర్, డిఎంహెచ్ఓ వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రతి బృందం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

ఉదయం 8-45 లోగా బృందాల సభ్యులు క్యాంపు లోకేషన్స్ కు చేరుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

కంటి వెలుగు క్యాంపులు విజయవంతం అయ్యేందుకు పంచాయతీ కార్యద ర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్.పి లను భాగస్వాములను చేయాలని తెలిపారు.

క్యాంపు నిర్వహణ ముందస్తు సమాచారం ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి తెలియజేయాలని సూచించారు.ప్రజలు ఉదయం , మధ్యాహ్న సమయాల్లో వచ్చే విధంగా షెడ్యూల్ చేయాలని మంత్రి సూచించారు.

కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు తీసుకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

గ్రామాల్లో క్యాంపుల నిర్వహణ కంటే ముందుగా సంబంధిత ఆశా, ఎఎన్ఎం లు పర్యటించి షెడ్యూల్ వివరాలు తెలియజేస్తూ కంటి వెలుగు పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలో ఉన్న ఎంపిఒ, ఎంపిడిఓ లు, తహసిల్దార్ లు, మండల ప్రత్యేక అధికారి ప్రతి రోజూ వారి పరిధిలో గల క్యాంపులను తనిఖీ చేయాలని, జిల్లా స్థాయిలో డిఎంహెచ్ఓ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ లు, ఇతర ప్రోగ్రాం అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ క్యాంపుల నిర్వహణను తనిఖీ చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు నిర్వహిస్తున్నందున కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ప్రణాళిక బద్ధంగా ప్రజలు క్యాంపులలో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ ప్రణాళిక మేరకు పకడ్బందీగా జరగాలని తెలిపారు.ప్రజలకు సౌకర్యంగాఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని , ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు.క్యాంపుల సమయంలో విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపుల వద్ద అవసరమైన భద్రత కల్పించాలని పోలీస్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. కంటి వెలుగు బృంద సభ్యులు ప్రతిరోజు ఉదయం 8-45 గంటల లోపుక్యాంపు ప్రదేశానికి చేరుకునేలా చూడాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు కలెక్టర్ ఆదేశించారు.పంచాయతీ రాజ్ శాఖ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు పూర్తి స్థాయి పర్యవేక్షణ కొనసాగించాలన్నారు.

కంటి వెలుగు క్యాంపుల విషయమై , అదే విధంగా శిబిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు తీసుకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.గాయత్రి దేవి , జిల్లా పంచాయతి అధికారి సురేష్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : హెచ్ డీసీ చింతా ప్రభాకర్

మెదక్, జనవరి 16 (నేటినిజం ప్రతినిధి):పూర్వం నుంచి ప్రతి గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించి వాళ్ళు, ఈ మధ్యకాలంలో జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించడం కొత్త ప్రాచుర్యాన్ని సంతరించుకుంది హెచ్ డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట మండలం నిజాంపూర్ గ్రామ అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? కబడ్డీ శరీర దారుఢ్యానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, ఐక్యూ లెవెల్ పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి సీఎం ప్రత్యేక నిధుల ద్వారా 20 లక్షలు.. గ్రామపంచాయతీ నూతన భవనానికి రూ. 20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధికి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.

పలాస-విశాఖ సెక్షన్ల మధ్య ఆధునికీకరణ పనులు..19న పలు రైళ్ళు రద్దు

విశాఖపట్నం జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వాల్తేరు రైల్వే డివిజన్ పరిధిలోని పలాస-విశాఖ సెక్షన్ల మధ్య ఆధునికీకరణ పనులు చేపడుతుండడంతో ఈ నెల 19న కొన్ని రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్నింటిని రీ షెడ్యూల్ చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

19న రద్దయిన రైళ్లు

విశాఖ-బ్రహ్మపూర్ (18526), బ్రహ్మపూర్-విశాఖ (18525), విశాఖ-భువనేశ్వర్ ఇంటర్‌సిటీ (22820), భువనేశ్వర్-విశాఖ ఇంటర్‌సిటీ (22819), విశాఖ-గుణుపూర్ (08522), గుణుపూర్-విశాఖ (08521), విశాఖ-పలాస (ఈఎంయూ 08532), పలాస-విశాఖ (ఈఎంయూ 08531).

రీ షెడ్యూల్ చేసిన రైళ్లు

విశాఖ-డిఘా ఎక్స్‌ప్రెస్ (22874) 3.30 గంటలు, భువనేశ్వర్-చెన్నై ఎక్స్‌ప్రెస్ (12830) 3.30 గంటలు, భువనేశ్వర్-ముంబై కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (11020) ఒక గంట 30 నిమిషాలు, హౌరా-సికింద్రాబాద్ ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ (12703) ఒక గంట 45 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరనున్నాయి.

13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి ..... !

-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, జనవరి 16(నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని యాక్షన్ ప్లాన్ మేరకు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి 13వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల నిర్వహణపై స్వీప్ నోడల్ అధికారి, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఎమ్మెన్నార్ మెడికల్ కళాశాల, తారా డిగ్రీ కళాశాల, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఏఈఆర్ఓలతో సమావేశం నిర్వహించి దిశా, నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుతం 13వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జరుపుకోనున్నట్లు తెలిపారు.

జాతీయ ఓటర్ దినోత్సవం లో భాగంగా నిర్వహించు వివిధ కార్యక్రమాలను కోవిడ్ నిబంధనలను పాటిస్తూ నిర్వహించాలని సూచించారు.

జాతీయ ఓటరు దినోత్సవం పై విస్తృత ప్రచారం జరగాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

జిల్లాలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జిల్లా స్థాయి, ఈ ఆర్వో, ఏఈఆర్ఓ స్థాయి లో, అదేవిధంగా ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో బూత్ లెవెల్ అధికారులు నిర్వహించాలన్నారు.

కొత్తగా నమోదైన ఓటర్లను సన్మానించి వారికి (ఎపిక్ కార్డ్) ఓటరు కార్డు అందజేయాలని సూచించారు.

జిల్లా కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి జాతీయ ఓటరు దినోత్సవ వేడుకను వివిధ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్, పంచాయతీరాజ్, సివిల్ సొసైటీ గ్రూప్స్, యూత్ వాలంటరీస్ ఎన్ సి సి,

ఎన్ ఎస్ ఎస్, నెహ్రూ

బిఆర్ఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలి

ఖమ్మం, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించనున్న బిఆర్ఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ ఖమ్మం తెరాస జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాతా మధు, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మేల్యేలు సండ్ర వెంకట వీరయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డి, రాములు నాయక్ తదితరులు ఉన్నారు. మంత్రి హరీశ్ రావు కామెంట్స్...18 న జరిగే ఖమ్మం సభ చారిత్రక సభ.. దేశ రాజకీయాలను మలుపు తిప్పే సభ..వంద ఎకరాల్లో బహిరంగ సభ జరుగుతుంది.

పార్కింగ్ 448 ఎకరాల్లో 20 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశాము. వెయ్యి మంది వాలంటీర్లు సభలో అందుబాటులో ఉంటారు. నియోజక వర్గాల వారీగా ఇన్ చార్జి లను నియమించి జన సమీకరణ చేస్తున్నాం. 13 నియోజకవర్గాల నుంచి ఎక్కువ జన సమీకరణ చేస్తున్నాం..ప్రజల నుంచి స్పందన వస్తోంది. సభకు వాహనాలు దొరకడం లేదు..పక్క రాష్ట్రాల నుంచి బస్సులు, వాహనాలు సమకూరుస్తున్నాము. ముఖ్య అతిథులతో పాటు

ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు వేదికపై ఉంటారు. రేపు రాత్రికి ముఖ్య మంత్రులు, జాతీయ నేతలు హైదరాబాద్ చేరుకుంటారు. ఎల్లుండి 18 న ఉదయం ప్రగతి భవన్ లో సీఎం కేసీఆర్ తో ముగ్గురు ముఖ్య మంత్రులు, జాతీయ నేతలు చర్చలు జరుపుతారు. యాదాద్రి దర్శనం చేసుకొని..రెండు హెలికాప్టర్ల లో ఖమ్మం చేరుకుంటారు. నూతన కలెక్టరేట్ ప్రారంభం తర్వాత ఖమ్మం కలెక్టరేట్ లో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభిస్తారు. కంటి వెలుగు ప్రారంభం తర్వాత కలెక్టరేట్ లో నలుగురు ముఖ్యమత్రులు భోజనం చేస్తారు.. సభ మధ్యాహ్నం 2 గంటల నుంచి ఐదు గంటల వరకు జరుగుతుంది. కళా కారులకు ప్రత్యేక వేదిక ఉంటుంది.. రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి : సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, జనవరి 16(నేటినిజం ప్రతినిధి): ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేసముద్రం మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళన సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా నుంచి 1.20లక్షల మంది తరలిఎ ళ్లేలా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశావ న్నారు. సీఎం కేసీఆర్ ఖమ్మం సభ ద్వారా రాష్ట్రానికి దిశా, దేశానికి నిర్దేశం చేస్తారన్నారు.

ఖమ్మం బహిరంగ సభకు కేరళ, పంజాబ్, ఢిల్లీ ముఖ్యమంత్రులు విజయన్, భగవంత్ సింగ్ మాన్, అరవింద్ కేజ్రీవాల్, ఎస్పీ పార్టీ అధినేత, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్, సీపీఐ ప్రధాన కార్యదర్శి డీ రాజా తదితర ప్రముఖులు హాజరవుత ారన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై మండిపడ్డారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, ఉన్నతికి ఎన్నో పథకాలు కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి, ఇతర రాష్ట్రాల వారు రాబోయే ఎన్నికల కోసం మేనిఫెస్టోను తయారు చేసుకుంటున్నారన్నారు. అంతగొప్పగా ఇక్కడ సంక్షేమ పథకాలు అమలుపుతున్నాయన్నారు.

విభజన హామీలాలు అమలుచేయకుండా సామాన్యులకు కనీసం అందుబాటులో లేని ధరలతో వందేభారత్ రైలును ప్రారంభించారని, అది ఎవరికి ఉపయోగమే మోదీ చెప్పాలన్నారు. పేదలకు అందుబాటులో ఉండే రైళ్లు పోయి ఆదాని, అంబానీ ట్రైన్లు వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 8 ఏళ్లలో తెలంగాణను తీర్చిదిద్దిన విధంగా దేశాన్ని సైతం నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి ఒక్కరూ సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్, నేతల నూకల నరేశ్ రెడ్డి, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్‌గా నాగుర్ల వెంకటేశ్వర్లు, మండల పరిషత్ చైర్మన్ చంద్రమోహన్, ఇతర ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావుకు ఎంట్రీకి ముహూర్తం ఫిక్స్?

హైదరాబాద్ జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ 0;పొలిటికల్ ఎంట్రీ కోసం తహతహలాడుతున్న తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావుకు ఎంట్రీకి ముహూర్తం ఫిక్స్ అయ్యిందా? ఖమ్మంలో కేసీఆర్ ఏర్పాటు చేసిన మీటింగ్‌లోనే పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా..? ఇప్పటికే రెండు గ్రూపులుగా విడిపోయిన కొత్తగూడెంలో మరో ముసలం స్టార్ట్ అయినట్లేనా?

ఇప్పుడు ఈ ప్రశ్నలకు అవును అనే సమాధానమే వినిపిస్తోంది. డాక్టర్‌గా తెల్లకోటు ధరించిన ఆయన ఇప్పుడు గులాబీ కండువాతో దర్శనం ఇవ్వబోతున్నట్లు ఖమ్మం బీఆర్ఎస్‌లో ప్రచారం జరుగుతోంది. నిజానికి చాలా కాలంగా డీహెచ్ రాజకీయాల పట్ల ఆసక్తి చూపుతున్నారు. కొత్తగూడెం సీటు నుండి పోటీకి ఆరాటపడుతున్న డీహెచ్ నియోజకవర్గం కేంద్రంగా తనకంటూ బీఆర్ఎస్‌లో ఓ వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు.ఇటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ... ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్న ఆయన, ఖమ్మంలో ఈ నెల 18న ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలోనే పార్టీ కండువా కప్పుకోబో తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కొన్ని రోజులుగా ఖమ్మం సభను విజయవ ంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తుండగా... డీహెచ్ కూడా తెరవెనుక తనవంతు సహాయం అందిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. రాజీనామా చేసిన వెంటనే ఆయన కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరుతారని, ఇప్పటికే జలగం-వనమా గ్రూపులుగా విడిపోయిన కొత్తగూడెం బరిలో ఉంటారన్న టాక్ వినిపిస్తుంది. అధిష్టానం నుంచి సీటుపై హామీ వచ్చిందా.. కేసీఆర్‌తో ఉన్న సాన్నిహిత్యంతో డీహెచ్ సీటు తెచ్చుకోగలరా.. డీహెచ్ రాజీనామా చేసి మరీ రాజకీయాల్లోకి రావాలని భావిస్తున్నారంటే సీటుపై అంత నమ్మకం ఏంటీ..? అన్న ప్రశ్నలు ఇప్పుడు బీఆర్ఎస్ క్యాడర్‌లోనూ, లీడర్లలోనూ వినిపిస్తున్నాయి.అవకాశం దొరికిన ప్రతీ సందర్భంలోనూ తెలంగాణ డీహెచ్ తన స్వామి భక్తిని చాటుకున్నారు. అప్పట్లో డీహెచ్ శ్రీనివాస్ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళ్లు మొక్కిన వీడియో వైరల్ కావడం, విమర్శలు రావడం తెలిసిందే. అయితే.. ఆ సందర్భంలో విమర్శలకు స్పందిస్తూ.. కేసీఆర్ కాళు మొక్కడాన్ని ఆయన సమర్థించుకోవడం కొసమెరుపు. ఒక్కసారి కాదని వందసార్లైనా బరాబర్ మొక్కుతానని కొత్తగూడెంలో జరిగిన వనమహోత్సవ వేడుకలో డీహెచ్ చేసిన వ్యాఖ్యలు కాకరేపాయి. అంతలా.. కేసీఆర్‌కు వినయవిధేయతలు ప్రదర్శించిన తనకే సీటు దక్కుతుందని డీహెచ్ భావిస్తున్నట్లు సమాచారం.కరోనా మహమ్మారి ఏసుక్రీస్తు కృప వల్లే తగ్గిందని డీహెచ్ డాక్టర్ గడల శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలపై పెను దుమారం రేగిన సంగతి తెలిసిందే. మానవ జాతిని వణికించిన మహమ్మారి మనం చేసిన సేవల వల్ల తగ్గలేదని, కేవలం ఏసుక్రీస్తు కృప, దయ వల్లే తగ్గిందని ఆయన చేసిన వ్యాఖ్యల వీడియో ఆ సందర్భంలో వైరల్ అయింది. 'ఆ ఏసు క్రీస్తు కృపతోనే కరోనా తగ్గింది. ఆధునిక విద్య, వైద్య సంస్కృతిని మనదేశానికి, రాష్ట్రానికి తీసుకొచ్చింది క్రైస్తవులే. లేదంటే భారతదేశం ప్రపంచ దేశాల్లో మనుగడ సాధించేది కాదు. క్రైస్తవుల తోనే దేశం అభివృద్ధి చెందింది' అని కొత్తగూడెంలో జరిగిన సెమి క్రిస్మస్ వేడుకల్లో డీహెచ్ గడల శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆయన మాటల వీడియో వైరల్ అయింది. విమర్శలు వెల్లువెత్తడంతో గడల స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన ఆ సందర్భంలో చెప్పుకొచ్చారు.

జనసేనతో టీడీపీ పొత్తు ఉన్నట్టా..లేనట్టేనా...

అమరావతి జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);టీడీపీ అధినేత ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబు సంచలన ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో 175కి 175 సీట్లు సాధించాలని టీ డీ పీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే ఏపీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ వైనాట్ 175.. 175 ఎందుకు రావు.. 175కి 175 సీట్లు సాధించాలని ఎమ్మెల్యేలకు ఎంపీలకు మంత్రులకు ముఖ్య నేతలకు పిలుపునిస్తున్నారు. నా పని నేను చేస్తున్నా.. సరిగ్గా బటన్లు నొక్కుతున్నా.. మీ పని మీరు చేస్తే 175 సాధించడం సులువే అంటూ జగన్ ఉద్బోధిస్తున్నారు.ఈ నేపథ్యంలో సంక్రాంతి సంబరాలను జరుపుకోవడానికి బాలయ్య కుటుంబం తన కుటుంబంతో సహా చంద్రబాబు తన స్వగ్రామం చిత్తూరు జిల్లాలోని నారావారి పల్లెకు వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడ ఘనంగా పండుగ సంబరాలు జరుపుకున్న చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

వచ్చే ఎన్నికల్లో 175కి 175 సీట్లు సాధించాలని టీడీపీ శ్రేణులకు ఉద్బోధించారు. మరోవైపు ఇప్పటికే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వచ్చే ఎన్నికల్లో టీడీపీ 160 సీట్లు సాధిస్తుందని చెబుతున్నారు.ఇంకోవైపు వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన కలిసి పోటీ చేస్తాయని ప్రచారం జరుగుతోంది. విశాఖ పరిణామాల తర్వాత జనసేనాని పవన్ కల్యాణ్ ను చంద్రబాబు కుప్పం పరిణామాల తర్వాత చంద్రబాబును పవన్ కల్యాణ్ కలిశారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య అనేక అంశాలు చర్చకొచ్చాయని వార్తలు వచ్చాయి. ముఖ్యంగా పొత్తు దిశగానే ఇరు నేతలు పరోక్ష వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఎట్టి పరిస్థితుల్లో చీలనివ్వబోనని పవన్ చెప్పిన సంగతి తెలిసిందే. మరోవైపు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అన్ని పార్టీలు కలసి రావాలని చంద్రబాబు సైతం పిలుపునిచ్చారు.గతంలో సైతం పొత్తుల విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ తనది వన్ సైడ్ లవ్ అని టూ సైడ్ లవ్ ఉంటేనే పొత్తులు ఉంటాయని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

ఇటీవల శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనసేన యువశక్తి సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గౌరవప్రదంగా పొత్తులు ఉండాలని వ్యాఖ్యానించారు. గౌరవప్రదంగా ఉంటే మిశ్రమ ప్రభుత్వం వస్తుందని.. లేదంటే జనసేనది ఒంటరి పోరాటమని తేల్చిచెప్పారు.

మరోవైపు టీడీపీ జనసేన పొత్తు కుదిరిందని అసెంబ్లీ స్థానాలు పార్లమెంటు స్థానాలు జనసేనకు ఇన్ని కేటాయించారంటూ ఒక ప్రచారం సాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు 175కి 175 స్థానాలు టీడీపీ గెలుచుకోవాలని చెప్పడం ఆసక్తికరంగా మారింది. మరి జనసేనతో పొత్తు లేనట్టేనా లేదంటే జనసేనతో కలిపే 175 సీట్లను టీడీపీ జనసేన సాధించాలనేది చంద్రబాబు ఉద్దేశమా అనేది తెలియడం లేదు. దీనిపైన స్పష్టత రావాల్సి ఉంటుందని అంటున్నారు..

రెండు అంతరాష్ట్ర ఆయుధ సరఫరా ముఠాల గుట్టు రట్టు

న్యూఢిల్లీ, జనవరి 16: ఢిల్లీ స్పెషల్ పోలీస్ సెల్ సోమవారం రెండు అంతర్రాష్ట్ర అక్రమ ఆయుధాల సరఫరా ముఠాల గుట్టు రట్టు చేశారు. ఈ ముఠాలకు సంబంధించిన నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 18 పిస్టళ్లు స్వాధీనం చేసుకున్నారు.మధ్యప్రదేశ్ నుంచి ఆయుధాల కోసం ఆర్డర్ చేశారని పోలీసు వర్గాల కథనం. ఢిల్లీ, దేశ రాజధాని ప్రాంతం (ఎన్సీఆర్), పంజాబ్, హర్యానా, రాజస్థాన్, వెస్ట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తారని పోలీసులు తెలిపారు. నిందితులపై ఆయుధాల చట్టం కింద కేసు నమోదు చేశామని ఢిల్లీ పోలీసులు చెప్పారు.

కొత్త దానానికి కాంతి "సంక్రాంతి": మండలి బుద్ధ ప్రసాద్

అవనిగడ్డ జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ ను బిసి ఐక్యవేదిక ఇబిసి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాణి రెడ్డి కృష్ణా జిల్లా అవని గడ్డ దివిసీమలో ఆయన స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి సంక్రంతి శుబాకాంక్షలు తెలుపారు. ఈ సందర్భంగా బుద్ధా ప్రసాద్ మాట్లాడుతూ కొత్త దానానికి కాంతి సంక్రాంతి''అని, కొత్త సంవత్సరంలోవెలుగులు విరజిమ్ము తూ ముందుకు వెళ్ళాలని కొత్త ఆశల చిగుర్లతో ముందుకు వెళ్ళాలని వాణి రెడ్డి ని ఆసీర్వ దించారు. మకర సంక్రాంతి సూర్యుడు...తూర్పున ఉ దయిస్తోన్నాడు!!తెలుగువారి లోగిళ్ళలో సుతిమెత్తని సుప్రభాత నులివేచ్చధనాన్ని పంచుతాదన్నాడు.మబ్బుపొరలను విడిచి...మసక చీకట్లను నెట్టి...మనిషి మనసు తలుపులు తెరిచి...ఆత్మీయ బంధాలు..ప్రేమానురాగాలు..అనుబంధాలను పంచడానికి!!.... ఈ సంక్రాంతి సంవత్సరంలోవెలుగులు విరజిమమల్ని ఆకాంక్షించారు.అలాగే వాణి రెడ్డి కి కుడా కొత్త రాజకీయ బవిషత్ ఉండాలని ఆశీర్వ దించారు.

వనస్థలిపురం దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు

హైదరాబాద్, జనవరి 16: వనస్థలిపురం దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. దోపిడీ ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీపీ రాచకొండ సీపీ దేవేంద్ర సింగ్ చౌహాన్ తెలిపారు. ఇదే కేసులో మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి రూ.18.28 లక్షలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

వెంకట్‌రెడ్డి దగ్గర లోన్ తీసుకుని తిరిగి చెల్లించాక.. దోచుకోవాలని నయీం ప్రణాళిక వేశారని పేర్కొన్నారు. నిందితులు వెంకట్‌రెడ్డి దగ్గర తీసుకున్న అప్పు తీసుకొని తిరిగి ఇచ్చేశారని, డబ్బుతో వెంకట్‌రెడ్డి ఇంటికి వెళ్తుండగా ఉమర్, మరో వ్యక్తి.. వెంకట్‌రెడ్డిని ఢీకొట్టి రూ.50 లక్షలతో పారిపోయేందుకు యత్నించారన్నారు. రూ.50 లక్షలు తీసుకుని వెళ్తుండగా రూ.25 లక్షలు అక్కడే పడిపోయాయని, రూ.25 లక్షలతో నిందితులు ఇతర రాష్ట్రాలకు పారిపోయారని, దోపిడీలో ఐదుగురి నిందితులను గుర్తించామన్నారు.

సీసీటీవీ కెమెరాల ఆధారంగా దోపిడీ కేసును ఛేదించామని వివరించారు. రెక్కీ నిర్వహించి పక్కా ప్రణాళికతో దోపిడీకి ప్లాన్ చేశారని, బార్ యజమాని వెంటక్‌రెడ్డి వద్ద నిందితులు అప్పు తీసుకున్నారని, అప్పుతీర్చడానికి వచ్చి డబ్బు కొట్టేయాలని ప్రణాళిక రచించాం న్నారు. రూ.50లక్షలు దోపిడీ చేసి పారిపోయాలని భావించారని, తీసుక వచ్చిన రెండు బ్యాగుల్లో ఒక బ్యాగుతో పారిపోయారని వివరించారు.

చైనాలోని కెమికల్ ప్లాంట్‌లో పేలుడు, ఇద్దరు మృతి.. రోజు తర్వాతా అదుపులోకి రాని మంటలు

న్యూఢిల్లీ, జనవరి 16: చైనాలోని ఓ కెమికల్ ప్లాంట్‌లో ఆదివారం పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలవగా.. 12 మంది గల్లంతయ్యారు. మరో 34 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తున్నది. ఈ ఘటన లియానింగ్ ప్రావిన్స్‌లోని వంజిన్ నగరంలో జరిగింది. ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రమాదం జరగ్గా.. 24 గంటల తర్వాత కూడా మంటలు ఉధృతంగా ఉన్నాయి. మంటలను నియంత్రించేందుకు అగ్నిమాపక సిబ్బంది కష్టపడుతున్నారు.

చైనా మీడియా సీసీటీవీ ప్రకారం, ప్రమాదం జరిగిన హయోయ్ కెమికల్ ఫ్యాక్టరీలో కొత్త యంత్రాలను అమర్చారు.

దీంతో పాటు నిర్వహణ పనులు కూడా చేపట్టారు. ఫ్యాక్టరీలో తొలుత పేలుడు సంభవించింది.

అనంతరం అగ్నిప్రమాదం జరిగింది. మంటలు చాలా తీవ్రంగా ఉండటంతో అదుపులోకి తీసుకురావడం చాలా కష్టంగా ఉన్నది. మంటలు ఫ్యాక్టరీ అంతటా వ్యాపించాయి. అయితే పేలుడుకు గల కారణమేమిటో సమాచారం అందలేదు. ఈ ప్రమాదం తర్వాత ఫ్యాక్టరీల్లో భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పారిశ్రామిక ప్రాంతాలు, ఫ్యాక్టరీలు సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని చైనా ప్రజలు కోరుతున్నారు.

బాబ్లీ మీద పోరాటం చేసినా నీళ్లు రాలే.. కేసీఆర్ తోనే నీళ్లు : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వరంగల్, జనవరి 16: బాబ్లీ మీద ఎన్నో పోరాటాలు చేసాం.. కానీ తెలంగాణకు సుక్క నీళ్లు రాలేదు కానీ కేసీఆర్ తోనే కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణకు నీళ్లు వచ్చాయని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన మహబూబాబాద్ జిల్లా పార్లమెంటు సభ్యురాలు ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తో కలిసి మాట్లాడారు. ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు జన సమీకరణ పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. డోర్నకల్ నియోజకవర్గ బహిరంగ సభ ఇన్‌చార్జిగా ఆయన కార్యకర్తలకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్, ప్రస్తుత నర్సింహులపేట మండల బహిరంగ సభ ఇంఛార్జి ఎడవెల్లి కృష్ణా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

'కారు' దిగిపోనున్నారా పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-తన ఫేస్‌బుక్ ప్రొఫైల్ పిక్‌ను మార్చారు

ఖమ్మం జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి 'కారు' దిగిపోనున్నారా? బీఆర్ఎస్ కు గుడ్‌బై చెప్పనున్నారా? సంక్రాంతి తర్వాత పార్టీ మారనున్నారా? కాషాయ కండువా కప్పుకోనున్నారా? అంటే తాజా రాజకీయ పరిణామాలు అవుననే అంటున్నాయి. ఈ ప్రచారానికి ఆయన బలం చేకూర్చుతూ తన ఫేస్‌బుక్ ప్రొఫైల్ పిక్‌ను మార్చారు. ఇప్పుడు పొలిటికల్ సర్కిల్‌లో పొంగులేటి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటిదాక సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్, కేసీఆర్ ఆర్మీ ఫొటోలను ప్రొఫైల్ పిక్‌గా ఉంచిన పొంగులేటి... ఇప్పుడు అవన్నీ తీసేశారు. ఈ చర్యలతో పార్టీ మార్పు ప్రచారానికి పొంగులేటి బలాన్ని ఇస్తున్నారు. ఎల్లుండి ఢిల్లీలో కేంద్రమంత్రి అమిత్ షా ను పొంగులేటి కలిసే అవకాశం ఉంది. ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావం సభ సమయ ంలోనే పొంగులేటి బీజేపీ లో చేరేం దుకు రంగం సిద్ధం చేసుకోవడం రాజ కీయవర్గాల్లో చర్చనీయాంశమైంది .ప్రస్తుతం బీజేపీకి ఉమ్మడి ఖమ్మం జిల్లా లో బలమైన నాయకత్వం లేదు. ఈ క్రమంలో పొంగులేటి వస్తే పార్టీ బలో పేతం కావడంతో పాటు కొన్ని అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకో వచ్చని బీజేపీ భావిస్తోంది. కొంతకాలం క్రితం పొంగులేటి తన కుమార్తె వివాహాన్ని ఇండోనేషియా లోని బాలిలో జరిపించా రు. ఈ వేడుకకు తెలంగాణ లోని అన్ని రాజకీయ పార్టీల నేతలు వెళ్లడంతో పాటు అక్కడ భవిష్యత్ రాజకీయ చర్చలు కూడా జరిగినట్లు తెలుస్తోంది. ఆ మంతనాలు ఇప్పుడు ఫలిస్తున్నా యన్న చర్చ కూడా జరుగుతోంది. బాలిలో బీజేపీ ముఖ్య నేతలతో పొం గులేటి భేటీ అయ్యారని చెబుతున్నారు. జనవరి 1న కార్యకర్తలు, అభిమాను లతో భారీ బల ప్రదర్శన చేసిన పొంగులేటి.. ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం కూడా ఈ ప్రచారానికి బలం చేకూర్చుతోంది. పైగా, ఆ సమ్మే ళనంలో "తేలుస్తారా.. తేల్చుకోమం టారా?" అంటూ బీఆర్ఎస్ అధిష్ఠానా నికి సంకేతాలు కూడా ఇచ్చారు. ప్రతిగా బీఆర్ఎస్ సర్కారు పొంగులేటి భద్రతను తగ్గించింది. పొంగులేటి బీజేపీలోకి వెళ్లనున్నారనే ప్రచారం ఊపందుకోగా.. ఆయన్ను ఆహ్వానించేందుకు బీజేపీ కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

కోసూరి-పరికపల్లి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ బైక్ ర్యాలీ

ఖమ్మం, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండల కేంద్రంలో మన ప్రియతమ నాయకులు వైరా శాసనసభ్యులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి లావుడియా రాములు నాయక్ ఆదేశాలతో ఎమ్మార్వో ఆఫీస్ నుండి పోలీస్ స్టేషన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క బైక్ ర్యాలీ అనంతరం ప్రజలను ఉద్దేశించి వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు మరియు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పరికపల్లి శ్రీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని దేశం నలమూలల విస్తరించాలంటే కెసిఆర్ నాయకత్వంలో భారత రాష్ట్ర సమితి దేశమంతా విస్తరించి అభివృద్ధి చెందాలంటే ఈ నెల 18వ తారీకు జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పరికపల్లి శ్రీనివాసరావు, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, సుడా డైరెక్టర్ బండారు కృష్ణ, ఎంపీటీసీల సంగం అధ్యక్షుడు బురా ప్రసాద్, తనికెళ్ల ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, లింగగూడెం ఎంపీటీసీ వింజం విజయ, రామ నరసయ్య నగర్ శాఖ అధ్యక్షులు శివ, అలవాల గోపి, అలవాల వినోద్, బోయల గోపి, పరసగాని బాబురావు, చింతనబోయిన బాలయ్య, నడికొప్పుల రమేష్, కటుకూరి నరసింహారావు, దేవర కొండలు, చల్లా జయకృష్ణ, వింజనీ మోహన్రావు, చల్లా భాస్కర్, పాలకుర్తి ఉపేందర్, చందు, ఎల్లయ్య, కిషోర్, సతీష్, సుధాకర్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజన్నను సేవలో సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్

రాజన్న సిరిసిల్ల, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ, జనవరి 16: వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామిని సోమవారం సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనం గావించి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేశారు. ఆయన వెంట సీనియర్ జర్నలిస్ట్ కాయితి బాలు, మహమ్మద్ రఫీ, జేడీ సుమన్, కళ్యాణ్, చందులు ఉన్నారు.

నేడే 17వ తేదీనకంటి వెలుగు డ్రై రన్

- ఈ నెల 19 వ తేదీన కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం నేపథ్యంలో డ్రై రన్ నిర్వహణ

- ఏమైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునేందుకు వీలుగా డ్రై రన్

- పకడ్బందీగా కంటి వెలుగు డ్రై రన్ నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి దిశా నిర్దేశం

రాజన్న సిరిసిల్ల, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 19 వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లాలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో నేడు (ఈ నెల 17 వ తేదీన) డ్రై రన్ నిర్వహించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి కంటి వెలుగు శిబిరాల బాధ్యులను ఆదేశించారు. ఈనెల 17న చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమ డ్రై రన్ నిర్వహణ ఏర్పాట్ల పై 26 కంటి వెలుగు బృందాల బాధ్యులతో సోమవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని ఎంపిక చేసిన 21 గ్రామాలు, సిరిసిల్ల మున్సిపాలిటీలోని మూడు వార్డులు, వేములవాడ మున్సిపాలిటీలోని రెండు వార్డులలో కంటి వెలుగు డ్రై రన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నిర్దేశిత టైం టేబుల్ తప్పనిసరిగా పాటిస్తూ డ్రై రన్ చేపట్టాలన్నారు. అవసరమైతే కంటి వెలుగు బృందాలకు వసతి సౌకర్యం కూడా కల్పిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. డ్రై రన్ నిర్వహణ సమయంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సమీక్షించుకొని కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కల్లా అన్ని విధాలుగా సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు.

అందరూ సమన్వయంతో వ్యవహరిస్తూ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.సుమన్ మోహన్ రావు, డా.శ్రీరాములు, డీఎల్పీఓ మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

తార్నాక పరిధిలో విషాదకర ఘటన..

-రూపాలి అపార్ట్‌మెంట్‌లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవర్మరణం

హైదరాబాద్ జనవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నగరంలో తార్నాక పరిధిలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఉస్మానియా యూనివర్సిటి పరిధిలోని రూపాలి అపార్ట్‌మెంట్‌లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణానికి పాల్పడ్డారు. కుటుంబ కలహాలతో నాలుగేళ్ల చిన్నారి సహా దంపతులు, ఓ మహిళ ఆత్మహత్యకు చేసుకున్నారు. నిన్నటి నుంచి ఎవరూ బయటకు రాకపోవడం, గది తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో గది తలుపులు తెరిచి చూశారు. అప్పటికే దంపతులతో పాటు చిన్నారి, మహిళ మృతి చెందినట్లు గుర్తించారు. మృతులను ప్రతాప్ (34), అతని భార్య (32), ఆద్య (4), తల్లి రజితిగా గుర్తించారు. ప్రతాప్ చెన్నైలోని బీఎండబ్ల్యూ కార్ల షోరూంలో డిజైనర్ మేనేజర్‌గా, సింధూర హిమాయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు బ్యాంకులో మేనేజర్‌గా పని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణమని భావిస్తున్నారు. మరేమైనా ఇతర కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురిని చంపిన తర్వాత ప్రతాప్ ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చని అనుమానిస్తున్నారు. చెన్నై వెళ్లే విషయంలో వాగ్వాదం జరిగినట్లుగా అనుమానిస్తున్నారు.

మృతుల కుటుంబ సభ్యుల పరామర్శ

రాజన్న సిరిసిల్ల, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): కథలాపూర్ మండలంలోని అంబారి పేట్ గ్రామ ×మాజీ సర్పంచ్ బాలే సుధాకర్, మరియు తాండ్రియాల గ్రామానికి చెందిన ×కొమరం సీతారాంతండ్రి ×కొమరం ఆంధ్ర పూర్ణ చారి× అలాగే బొమ్మేన గ్రామంలో ఓని సెల్ మండల శాఖ అధ్యక్షులు రొక్కం హరీష్ రెడ్డి తాతయ్య రొక్కంనాగ య్య(నారాయణరెడ్డి) ఇటీవల మృతి చెందారు. సోమవారం రాష్ట్ర మార్కెడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మృతుల నివాసాలకు వెళ్లి మృతుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు. వారి వెంట కథలాపూర్ మండల మార్కెట్ కమిటి చైర్మన్ పర్దినేని నాగేశ్వర్ రావు,వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్ రావు,అంబారి పేట్ సర్పంచ్ గోపు శ్రీనివాస్,బొమ్మేన సర్పంచ్ పిడుగు లావణ్య తిరుపతి రెడ్డి,తాండ్రియాల గ్రామ సర్పంచ్, బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గడిలా గంగప్రసాద్,ఎంపీటీసీలు వేముల గంగారాజం, మాల్యాల రమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు పులి గోపి, బాల్క సంజీవ్,పిడుగు అనంత రెడ్డి,జిల్లా రైతు సమితి సభ్యులు చిటి విద్య సాగర్ రావు, నాయకులు జవ్వాజి శ్రీనివాస్, కల్లెడ శంకర్,చిన్నయ్య,పాలేపు రాజేష్,నాగ మల్లేష్,మంచాల మహేష్,వంగ మహేందర్,అల్లూరి జనార్దన్,కాశరపు జలెందర్,జక్కని ప్రసాద్,గండ్ర గంగరావు,గడ్డం అరుణ్, స్వాగత్,పానుగంటి భూమా గంగారాం, తీరు జానీ, పానుగంటి సాగర్,మామిడి పెల్లి గంగాధర్, మంత్రి శశి కుమార్, జీరా అజయ్, తోగరి వినోద్,దరవత్ గణేష్ తదితరులు ఉన్నారు.

మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో పతంగుల పోటీలు

రాజన్న సిరిసిల్ల, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో సోమవారం రోజున భోగి, సంక్రాంతి, కనుమల పండుగలు పురస్కరించుకొని మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువకులకు, చిన్నారు లకు రాజన్నగుడి చెరువు పార్కింగ్ స్థలంలో టాటా టిస్కాన్ స్టైల్ డీలర్ నగుబోతు రవీందర్, భాను ఏజన్సీస్ గారు అందించిన సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు, సిటీకేబుల్, ఇన్ కేబుల్, ఎస్.ఆర్.ఆర్. చానల్, మైత్రీ చాన్సల్ ఆధ్వర్యంలో పతంగుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈపోటీలలో 30 మంది యువకులు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ వెస్ట్ మారేడుపల్లి సీనియర్ సివిల్ జడ్జీ గజవాడ వేణు పాల్గొని మాట్లాడుతూ యువకులు, చిన్నారులు పతంగుల పోటీలలో ఉత్సహంగా పాల్గొన్నారని వారిని ఉత్తేజ పరిచేందుకు రావడం చాలాసంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి పెంట వంశీ నగదు 2000, రెండవ బహుమతి శ్రీనివాస్ నగదు 1500, తృతీయ బహుమతి వెంకటేష్ 1000, మరో ఇద్దరికి 500 రూపాయల చొప్పున కన్సోలేషయాన్ బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీంద్రర్, తాళ్లపల్లి ప్రశాంత్, భస్కాంగి బసవరాజు ,నాగుల చంద్ర శేఖర్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, మీడియా మిత్రులు కలీమ్ పాషా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డు సాధించిన వాలంటరీ సందసుధీర్

ఖమ్మం, జనవరి 16: (నేటి నిజం ప్రతినిధి): నెహ్రూ యువ కేంద్ర సంఘటన ఎన్ వై కే ఎస్ కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ మరియు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగతున్న 26వ జాతీయ యువ సమ్మేళనంలో భాగంగా యోగతాన్ పేరుతో కర్ణాటక అగ్రికల్చర్ యూనివర్సిటీ లో నిర్వహించిన గిన్నీస్ రికార్డు సాధించిన యోగా కార్యక్రమంలో జాతీయ యువ జన వాలంటీర్ గా నేలకొండపల్లి మండలం బోదులబండకు చెందిన సంద సుధీర్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ మాట్లాడుతు... ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అని ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు మంచి ఉత్సాహంగా నిర్వహించడానికి ఈ పర్యటన దోహదపడుతుందని అన్నారు.

రాజన్న దర్శనానికి వచ్చి భక్తుడి మృతి

రాజన్న సిరిసిల్ల, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ గ్రామానికి చెందిన సాయిలు (70) అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో సోమవారం ఉదయం రాజన్నను దర్శించుకొని బయటకు వచ్చిన అనంతరం ఈవో కార్యాలయం ముందు ఫిట్స్ వచ్చి పడిపోయి 30 నిమిషాలైనా దేవాలయ ప్రాంగణంలోని వైద్యశాల మూసివేసి ఉండడం, వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆ వ్యక్తి మృతి చెందాడు.

108 సిబ్బందికి ఫోన్ చేసినా సకాలంలో అంబులెన్స్ రాలేదు. ఆలయ అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో కుటుంబ సభ్యులే వ్యక్తికి ప్రథమ చికిత్స చేసిన వ్యక్తి మరణించడంతో , మృతదేహాన్ని కారులో వారి స్వగృహానికి తీసుకువెళ్లడం జరిగింది.

మహిళా సమస్యల పరిష్కారానికి దారుస్సలాంలో అందుబాటులో మహిళా కార్పొరేటర్లు

కరీంనగర్, జనవరి 16:(నేటినిజం ప్రతినిధి): నగరంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు వాటి పరిష్కారానికి ప్రతి ఆదివారం దారుస్సలాం లో ఎంఐఎం మహిళా కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యురాలు అందుబాటులో ఉంటారని, ఈ అంశం ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపి బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు అమలులో వచ్చిందని ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటి సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. నాల్గవ డివిజన్ కార్పొరేటర్ నుజ్హత్ పర్వీన్ అలిబాబా ఆదివారం దారుస్సలాం లో అందుబాటులో ఉండి సేవలందించారన్నారు. నగరంలోని డివిజన్లలో మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై, వాటి పరిష్కారానికి ప్రతి ఆదివారం దారుస్సలాం కరీంనగర్ లో అందుబాటులో ఉన్న మహిళా కార్పొరేటర్లకు విన్నవించి, సహాయ సహకారాలు పొందవచ్చని కోరారు.

యూరీ, పుల్వామా దాడులను మోదీ సర్కారే ప్లాన్ చేసింది : నేషనల్ కాన్ఫరెన్స్ నేత

న్యూఢిల్లీ, జనవరి 16:కేంద్రంలో నరేంద్ర మోదీ సారధ్యంలోని బీజేపీ ప్రభుత్వంపై నేషనల్ కాన్ఫరెన్స్ నేత షేక్ ముస్తఫా కమల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 2016లో యూరీ దాడి, 2019లో పుల్వామా దాడులను కేంద్ర ప్రభుత్వమే ప్లాన్ చేసిందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ దాడిలో మరణించిన సైనికులందరూ దళితులేనని, వారి మృతదేహాలు, ఫొటోలు కూడా గుర్తించలేదని దుయ్యబట్టారు. ఈ దాడులకు ప్రభుత్వమే ప్రణాళికలు రూపొందించిందనేది సుస్పష్టమని, ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఫొటోలను, మృతదేహాలను మనం చూడలేదని అన్నారు. అసలు ఈ మరణాలకు బాధ్యులెవరనేది తేలేవరకూ భారత ప్రభుత్వ ఏజెన్సీల వైపే అందరి సందేహాలూ కేంద్రీకృతమవుతాయని వ్యాఖ్యానించారు. ఈ దాడుల్లో మరణించిన 30, 40 మంది సైనికులందరూ దళితులేనని ముస్తఫా కమల్ పేర్కొన్నారు.

రాజన్నను దర్శించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

రాజన్న సిరిసిల్ల, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ముందుగా ఆలయానికి చేరుకున్న వారికి ఘన స్వాగతం పలికారు ..

స్వామి వారి దర్శనంతరం నాగిరెడ్డి మండపంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం . అందజేశారు .

ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది : బీ వినోద్‌కుమార్

హైదరాబాద్, జనవరి 16: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని రాష్ట్ర ప్రణాళికా సంఘం

ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ క్యాలెండర్-2023ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారని ప్రశంసించారు. తెలంగాణ తరహా అభివృద్ధి దేశమంతా జరగాలని సంక్షేమ పథకాలు అమలు కావాలని అన్నారు. దేశ అభివృద్ధి లక్ష్యంగా అడుగులేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉద్యోగులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

317 జీవో ద్వారా ఏర్పడిన సమస్యలు, స్పౌజ్ ఉద్యోగులకు న్యాయం చేసేందుకు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులు విద్యావంతులుగా సరైన అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని కోరారు. మతోన్మాద శక్తుల ఉచ్చులో పడవద్దని అన్నారు. ఇటీవల పాఠశాలలో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయునిపై దాడి హేయమైన చర్య అని, దీన్ని అందరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. భారతదేశాన్ని రాజ్యాంగం లౌకిక రాజ్యంగా అభివర్ణించిందని గుర్తు చేశారు. అన్ని మతాలవారు సామరస్యంగా జీవించాలనేదే రాజ్యాంగ మౌలిక సూత్రమని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు , మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అక్బర్, ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, జిల్లా సమన్వయకర్త మహమ్మద్ ఫయాజ్ అలీ, రాష్ట్ర చైర్మన్ ఏ పద్మాచారి, రాష్ట్ర అధ్యక్షులు ఎం రవీంద్ర కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కత్రోజు రమేశ్, రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి రాం దామోదర్ రావు, జిల్లా నాయకులు బండ శ్రీనివాస్, కర్నే రవీందర్, కామ శ్రీనివాస్, వీ సత్యనారాయణ, నాగరాజు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

మహీంద్రా యూనివర్సిటీలా, ఇంజినీరింగ్ కోర్సులలో యు జి ప్రోగ్రామ్‌ల ప్రకటన

హైదరాబాద్, జనవరి 16:: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టీడిసిప్లినరీ విద్యా సంస్థలలో ఒకటైన మహీంద్రా యూనివర్సిటీ హైదరాబాద్ తన ఇంజనీరింగ్, లా . మేనేజ్‌మెంట్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల కోసం దరఖాస్తు తేదీలను నేడు ప్రకటించింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బయోటెక్నాలజీలో 2023-2024 విద్యా సంవత్సరం నుండి 2 కొత్త ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఏం . టెక్ కోర్సులను ప్రకటించింది. ఏం యు ఇంటర్ డిసిప్లినరీ మూడు సంవత్సరాల బి ఎ , బిబిఎ 2023-24 విద్యా సంవత్సరానికి 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బి ఎ , బిబిఎ(ఆనర్స్.) బిబిఎ ఎల్ ఎల్ బి డిగ్రీ ప్రోగ్రామ్‌లుమహీంద్రా గ్రూప్‌కు చెందిన ఫ్లాగ్‌షిప్ ఎ కంపెనీ అయిన టెక్ మహీంద్రా అనుబంధ సంస్థ అయిన మహీంద్రా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా స్పాన్సర్ చేయబడిన మహీంద్రా యూనివర్సిటీ భవిష్యత్తు పౌరులకు మెరుగైన ప్రపంచం కోసం అవగాహన కల్పించడం. 2023-2024 విద్యా సంవత్సరానికి, విశ్వవిద్యాలయం (కంప్యూటర్ సైన్స్ ఉ ఇంజనీరింగ్) మరియు బయోటెక్నాలజీలో తన రెండు కొత్త ఫ్లాగ్‌షిప్ 5-సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఏం టెక్ ప్రోగ్రామ్‌లను కూడా ప్రవేశపెట్టింది. ఈ కొత్త యుగం కోర్సుల సహాయంతో ఉన్నత విద్యకు మా మల్టీడిసిప్లినరీ విధానంతో, మేము నాయకులకు శిక్షణ ఇవ్వడం. నేటి సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం ఉన్న కొత్త తరం నిపుణులను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. అందరినీ కలుపుకొని స్థిరమైన వృద్ధి. కొత్తగా ప్రవేశపెట్టిన రెండు 5-సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఎమ్ టెక్ ప్రోగ్రామ్‌లు భవిష్యత్ పౌరులకు మెరుగైన ప్రపంచం కోసం విద్యను అందించడం నిర్మించడం అనే మా లక్ష్యాన్ని బలోపేతం చేయడంలో మరింత సహాయపడతాయి" అని మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదురి అన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఈ మూడు కోర్సులకు ప్రతిపాదిత ప్రవేశం వరుసగా 30, 60 ,180 సీట్లకు పరిమితం చేయబడింది. 2023-24 విద్యా సంవత్సరానికి ఈ రెండు కోర్సులకు 60 మంది విద్యార్థులకే పరిమితం చేయాలని ఆయన ప్రతిపాదించారు. పైన పేర్కొన్న కోర్సులకు అర్హత పొందేందుకు అని అన్నారు .

అధికారుల నిర్లక్ష్యం వల్ల భక్తుడు మృతి: పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి



రాజన్న సిరిసిల్ల, జనవరి 16: (నేటినిజం ప్రతినిధి): రాజన్న దర్శించుకుని వచ్చిన భక్తుడు30 నిమిషాలైనా దేవాలయం ప్రాంగణంలో ఫిట్స్ వచ్చి పడిపోయిన దేవస్థానం అధికారులు పట్టించుకోలేదని అన్నారు.రాజన్న ఆలయంలో ఎంతో ఘనంగా ప్రాథ మిక చికిత్స కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రెండు నెలలకే మూసి ఉండడం వైద్య సిబ్బంది లేకపోవడం బాధాకరమని అన్నారు 100 కోట్ల ఆదాయం గల రాజన్న ఆలయానికి సరైన వసతులు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నా రు. నిర్లక్ష్యం వ్యవహరించిన ఆలయ అధికారులు, ప్రథమ చికిత్స అధికా రులను వెంటనే తగు చర్యలు తీసుకో వాలని వెంకటస్వామి డిమాండ్ చేశారు.

చల్లా హరిశంకర్‌కు సన్మానం



కరీంనగర్, జనవరి 16:(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చల్లా హరి శంకర్ ను బి ఆర్ ఎస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. 37వ డివిజన్ లోని మీకోసం కార్యాలయంలో చల్ల హరిశంకర్ ను భారీ గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు. సన్మానించి వారిలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు తోట రాములు, బండారి వేణు, నాంపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ల మల్లేశం, కోలా సంపత్ రెడ్డి, గుగ్గిళ్ళ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.